
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 25, జూలై 2025 16 పేజీలు





2లో...

# అభివృద్ధి పనులకు నిధుల వరద

ఆలయాల పునరుద్ధరణకు 2.80 కోట్లు మంజూరు

అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి

మంత్రి, ఎమ్మెల్యే కృషి అభినందనీయం అంటున్న ప్రజలు



# దేవతలకు ప్రీతికరం శ్రావణమాసం

## అత్యంత శుభప్రదమైన మాసం

శివ కేశవులను భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తారు

వరలక్ష్మి, మంగళ గౌరీ వ్రతాలు ఆచరిస్తారు

ఆధ్యాత్మిక మాసంగా పేర్కొంటారు

శివుడు హాలాహలాన్ని సేవించిన మాసం

నేటి నుంచి శుభకార్యాలు నిర్వహణ

నేటి నుంచి శ్రావణమాసం ప్రారంభం

2లో..

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట) : ఆషాడ మాసం గురువారంతో ముగిసింది. ఆషాడంలో ఎలాంటి శుభకార్యాలు జరుపుకోరు. కొత్తగా వివాహమైన జంటలు కూడా అత్తగారి ఇళ్లకు వెళ్లారు. ఆషాడంలో అలా వెళ్తే హిందూ సాంప్రదాయం ప్రకారం తప్పుగా భావిస్తారు. శుభకార్యాలు కూడా ఎవరు ప్రారంభించరు. ఆషాడానికి వీడ్కోలు పలికి నేడు శ్రావణ మాసానికి ప్రజలు స్వాగతం పలుకుతున్నారు. నేటి నుంచి నెలరోజుల పాటు అనగా ఆగస్టు 23 వరకు శ్రావణమాసం ఉంటుంది. ఈ నెల రోజుల్లో గృహప్రవేశాలు, వివాహాలు, శంకుస్థాపనలు, సత్యనారాయణ స్వామి వ్రతాలు తదితర శుభ కార్యక్రమాలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. హిందూ సాంప్రదాయం ప్రకారం శ్రావణమాసం అత్యంత విశిష్టమైనదిగా భావిస్తారు.

చాంద్రమానం ప్రకారం తెలుగు మాసాల్లో ఐదో మాసం శ్రావణమాసం. పౌర్ణమి రోజు చంద్రుడు శ్రవణా నక్షత్రంలో ఉండటంతో ఈ మాసానికి శ్రావణ మాసమని పేరు వచ్చింది. అదేవిధంగా స్థితి కారుడైన శ్రీమహా విష్ణువు జన్మదిన నక్షత్రం కూడా శ్రావణ నక్షత్రం. అందుకే శ్రావణ మాసమని వచ్చిందని పురాణాలు ఇతిహాసాలు పేర్కొంటున్నాయి. ఈ మాసంలో చేసే పూజలు ఎంతో విశిష్టమైనవిగా పేర్కొంటారు. దేవతలకు అత్యంత ప్రీతికరమైన మాసం శ్రావణమాసం.



లక్ష్మీదేవికి ఎంతో ఇష్టమైన మాసం. ఈ మాసంలో ప్రతిరోజు ఉదయం సాయంత్రం దీపారాధన చేయడంతో దీర్ఘ సుమంగళి ప్రాప్తం తో పాటు అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని చెప్తుంటారు. తిథులతో సంబంధం లేకుండా అష్టమి, నవమి, అమావాస్య రోజులలో కూడా పూజలు పండుగలు నిర్వహించే మాసం శ్రావణమాసం. అందుకే ఈ మాసాన్ని అత్యంత శుభప్రదమైన మాసమని చెప్తారు. శ్రావణ మాసంలో శివకేశవులను అత్యంత భక్తిశ్రద్ధలతో




2లో..

# రిజర్వేషన్ల రద్దుకు కుట్ర చేస్తున్న ఆర్ఎస్ఎస్, బీజేపీ

బీసీల 42శాతం రిజర్వేషన్లు అమలు పట్టని కేంద్ర ప్రభుత్వం

కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరు సాగించాలి

శిక్షణా తరగతుల్లో మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం

**సూర్యాపేట టౌన్, జూలై 24, ప్రభాతవార్త**

దేశవ్యాప్తంగా ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేయడం కోసం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని దాని మూలంగానే రాజ్యాంగంలో దళితులకు, బలహీన వర్గాలకు రిజర్వేషన్లు రద్దు చేయడం కోసం ప్రయత్నం చేస్తుందని, దళితులు బలహీన వర్గాలు సీరియస్ గా ఆలోచించి ప్రతిఘటన పోరాటాలు నిర్వహించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని స్టార్ బాంకెట్ హాల్ లో జరుగుతున్న కెవిపిఎస్ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులకు గురువారం ఆయన ముఖ్య అతిథి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అధికారంలో



2లో...

# డబల్ బెడ్ రూమ్ నిర్మాణాల్లో పెండింగ్ పనులను పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు

**భువనగిరి, జులై 24 ప్రభాతవార్త:**

డబల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాల్లో పెండింగ్ లో ఉన్న పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు .గురువారం మినీ మీటింగ్ హాల్ లో యాదాద్రి భువనగిరి జిల్లా లోపెండింగ్ లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మోలిక వసతులు, పెండింగ్ పనులను పనులపై ప్రత్యేక సమీక్ష



2లో...

# మూసి పరివాహక ప్రాంత ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

మూసి ప్రాజెక్టు ఈఈ వెంకట రమణ



# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అత్యవసర సమయాలలో తప్ప బయటికి రాకూడదు

అత్యవసర సమయంలో డయల్ 100, స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

## దేవతలకు ప్రీతికరం.. శ్రావణమాసం

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎంతో నిష్టతో పూజిస్తారు. శ్రావణమాసంలో చేసే పూజలు విశేషమైన ఫలితాలను ఇస్తాయి. శ్రావణ సోమవారము, మంగళవారము, శుక్రవారం, శనివారము ఈ విధంగా ప్రతిరోజు శ్రావణమాసంలో విశిష్టమైనదిగా భావిస్తారు. ఈ మాసంలో వ్రతాలు, నోములు, ఉపవాసాలు, పూజలు చేస్తారు. శ్రావణ మాసాన్ని ఆధ్యాత్మిక మాసమని కూడా పేర్కొంటారు. మహిళలు ఈ నెలలో చేసే వ్రతాలు ఎక్కువగా ఉంటాయి. వ్రతాల మాసం అని కూడా అంటారు. వ్రతాలు పూజలు చేయడంతో సౌభాగ్యము కలుగుతుందని భావిస్తారు. సముద్ర మదనం సమయంలో వెలువడ్డ హాలాహలాన్ని శివుడు లోక కళ్యాణం కోసం సేవించిన మాసం కూడా శ్రావణమాసమే. ఈ నేపథ్యంలో ఈ మాసంలో శివుడికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహిస్తారు. పంచామృతాలతో అభిషేకాలు చేసి శుభప్రదంగా భావిస్తారు. శ్రావణ మాసంలో సోమవారము శివుడి ఆరాధన ఎన్నో శుభ ఫలితాలను ఇస్తుంది. సత్యనారాయణ స్వామి వ్రతాలు జరుపు కుంటారు. నూతన గృహాలను నిర్మించుకున్న వారు గృహప్రవేశం చేసుకొని సత్య నారాయణ స్వామి వ్రతాలను జరుపుకుంటారు. దీంతో శుభ ఫలితాలు కలుగుతాయి. మహిళలు సౌభాగ్యం, కుటుంబ శ్రేయస్సు, సుఖ సంతోషాల కోసం వ్రతాలు, నోములు చేస్తారు. మహిళలు వరలక్ష్మి వ్రతాలు అత్యంత ఘనంగా జరుపుకుంటారు. పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజున ఈ వ్రతాన్ని ఎంతో నిష్టతో భక్తిశ్రద్ధలతో చేస్తారు. అష్టైశ్వర్యాలు, శుభాలు, సౌభాగ్యం కలగాలని విశ్వాసంతో నమ్మకంతో వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తారు. శ్రావణ మాసంలో మంగళవారాల్లో వచ్చే మంగళ గౌరీ వ్రతం కూడా ఎంతో విశిష్టమైనది. మంగళ గౌరీ వ్రతాలను కూడా మహిళలు భక్తిశ్రద్ధలతో చేస్తారు. కొత్తగా వివాహమైన మహిళలు కూడా ఐదోతనం కలకాలం నిలవాలని ఈ మంగళ గౌరీ వ్రతాలను ఆచరిస్తారు. వరలక్ష్మీ వ్రతం, మంగళ గౌరీ వ్రతాలకు అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. శ్రావణమాసం పండుగల మాసం అని కూడా చెప్పవచ్చు. ఈ మాసంలో నాగపంచమి, శ్రీ కృష్ణాష్టమి, రాఖీ పౌర్ణమి జరుపుకుంటారు. శ్రావణమాసం వర్షఋతువుతో ప్రారంభమవుతుంది. వర్షాలు ఈ మాసంలో సమృద్ధిగా కురుస్తాయి. పంటలు బాగా పండాలని రైతులు కోరుకుంటారు. శ్రావణమాసం ప్రారంభానికి ముందు రోజు గృహాలను శుభ్రం చేసుకుంటారు. తలంటు స్నానాలను ఆచరించి ప్రత్యేక పూజలు చేపడతారు. కార్తీక మాసంలో ఎంత నిష్టగా ఉంటారో శ్రావణమాసంలో కూడా అంతే నిష్టను పాటిస్తారు. శ్రావణమాసం కూడా పవిత్రమైన మాసం కావడంతో కఠోర నియమాలను పాటిస్తారు. వరలక్ష్మి వ్రతం రోజు గృహాలకు మామిడాకులను గృహాల గుమ్మాలకు కడతారు. శ్రావణమాసంలో వచ్చే నాలుగు శుక్రవారాలు కూడా ఉపవాస దీక్షలను ఆచరిస్తారు.

## రిజర్వేషన్ల రద్దుకు కుట్ర చేస్తున్న ఆర్ఎస్ఎస్, బిజెపి

**(మొదటి పేజీ తరువాయి..)**

ఉన్న బిజెపి ప్రభుత్వం దళితులు,బలహీన వర్గాలకు రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు చట్టాలను నిర్వీర్యం చేసే విధంగా పాలన కొనసాగిస్తుందని అన్నారు. ఇటీవల కాలంలో దేశంలో జరుగుతున్న పరిణామాలను ప్రజల ముందు ఉంచడంలో మోడీ ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. బీహార్ ఎన్నికలలో ఓటర్ల ప్రక్షాళన పేరుతో ఉన్న ఓట్లను తొలగించడం పేరుతోటి ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీల ఓట్లను లక్ష్యంగా చేసుకొని తొలగిస్తుందని అన్నారు. బీహార్ ఎన్నికలలో ఓట్ల ప్రక్షాళన పేరుతో బిజెపి చేస్తున్న పరిణామాల పట్ల పార్లమెంటులో చర్చించాలని ప్రతిపక్షాలు పట్టుబడుతున్న మోడీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఓటర్ల సవరణ పేరుతో ఆధార్ కార్డులను నిరాకరించి పౌరసత్వాన్ని నిరూపించుకునే ఆధారాలు ఉన్న పట్టించుకోకుండా కుట్రలు చేసి అర్హులైన ఓట్లను తొలగిస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగానే ఓటర్ల సవరణ ఎస్ఐఆర్ ను వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు.ఇటీవల పహెల్గాం లో జరిగిన ఉగ్రదాడుల విషయంలో చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో జరిగిన విషయాలను దేశ ప్రజలకు ఎందుకు వివరించడం లేదని ప్రశ్నించారు. ఆపరేషన్ సింధూర పేరుతో హిందూ ముస్లింల మధ్య మత ఘర్షణలు సృష్టిస్తున్నట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని తెలిపారు. దేశంలోని ముఖ్యమైన సమస్యల పట్ల మోడీ ప్రభుత్వం సరిగా ఆలోచించడం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42!! రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం చేసి కేంద్రానికి పంపిన పట్టించుకోవట్లేదని అన్నారు. బీసీ రిజర్వేషన్లలో ముస్లింలను కలిపి లెక్క చేశారని అందువల్ల మేము వాటిని వ్యతిరేకిస్తున్నట్లు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి సంజయ్ లు తెలిపారని అన్నారు. దేశవ్యాప్తంగా బీసీ గణన చేపడతామని ఒప్పుకున్న కేంద్ర ప్రభుత్వం దానిపట్ల చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదని అన్నారు. ఎస్సీ ఎస్టీలు బీసీల పట్ల తీవ్రమైన వ్యతిరేకతను ప్రదర్శిస్తూ వారిపై కపట ప్రేమను చూపుతుందని అన్నారు. అందుకోసమే రాబోయే రోజుల్లో రిజర్వేషన్ల పట్ల సమీక్ష చేయాలని ఆర్ఎస్ఎస్ పట్టుబడుతుందని తెలిపారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక వాగ్దానాలు చేసి వాటిని అమలు చేయలేమని పరోక్షంగా మాట్లాడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని దళితులకు అంబేద్కర్ అభయ హస్తం అమలు చేస్తామని, ఇందిరమ్మ ఇల్లు అందరికీ ఇస్తామని చెప్పి సక్రమంగా అమలు చేయడం లేదని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో జరగనున్నందున కొన్ని పథకాలు అమలు చేస్తున్నట్లు ప్రచారం చేసుకుంటుందని అన్నారు. నాలుగు లక్షల 50 వేల ఇండ్లకు శంకుస్థాపన చేశామని చెబుతున్న ప్రభుత్వం వాటి నిర్మాణానికి 22 వేల కోట్లు అవసరం ఉండగా కేవలం 8000 కోట్లు కేటాయించి ఏ రకంగా నిర్మాణాలు చేపడతారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజలకు వాగ్దానాలు ఇవ్వడం వాటిని అమలు చేయకుండా ఉండటం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బిజెపి ప్రమాదం తీవ్రంగా పెరుగుతుందని ప్రజల విషయాలను మతపరంగా చూస్తూ మతవిద్వేషాలను రెచ్చగొట్టాలని చూస్తుందన్నారు.బిజెపి అనుసరిస్తున్న విధానాల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం సరిగా వ్యవహరించడం లేదని తెలిపారు. దేశంలో రాష్ట్రంలో బిజెపి ద్వారా ప్రజలకు కలగబోయే ప్రమాదం పట్ల ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బడుగు,బలహీన వర్గాలు,అట్టడుగున ఉన్నటువంటి అంటరాని కులాల పేరుతో అణిచివేయబడుతున్న వారి రక్షణ కోసం కెవిపిఎస్ రాబోయే కాలంలో మరిన్ని ఉద్యమాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. కుల వివక్షకు వ్యతిరేకంగా కెవిపిఎస్ ఆధ్వర్యంలో జరిగే పోరాటాల్లో ప్రజలందరూ పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ పాలడుగు నాగార్జున నందిపాటి మనోహర్ తిప్పార్తి సురేష్ మంద సంపత్ బొట్ల శేఖర్ దుర్గం దినకర్ ప్రకాష్ శరత్ జిల్లా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మరి నాగేశ్వరరావు జిల్లా ఆఫీస్ బేరర్స్ టేకుల సుధాకర్,పిండిగ నాగమణి, నందిగామ సైదులు,దేవరకొండ యాదగిరి, దుర్గారావు, బొడ్డుపల్లి వెంకటరమణ,ఇరుగు రమణ, బొడ్డు పల్లి సురేష్ దొరపల్లి వెంకటేశ్వర్లు ప్రజాసంఘాల నాయకులు యాదగిరిరావు వేల్పుల వెంకన్న, నరసింహారావు వీరబోయిన రవి, నరసయ్య, జ్యోతి, కొప్పుల రజిత, నెమ్మాది మనోజ్, షేక్ జహంగీర్, సాయి రవి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధుల వరద

(ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

అభివృద్ధి పనులకు నిధుల వరద పారుతుంది. హుజూర్నగర్, కోదాడ రెండు నియోజకవర్గాలు తమ రెండు కళ్ళుగా భావిస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు పెద్ద మొత్తంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయిస్తున్నారు. అభివృద్ధికి వారు అధిక ప్రాధాన్యత ఇస్తుండడంతో రెండు నియోజకవర్గాలలో అభివృద్ధి పనులు చక చక సాగుతున్నాయి. యుద్ధ ప్రాతిపదికపై అభివృద్ధి చెందు తున్నాయి. ఇప్పటికే రహదారుల నిర్మాణము, ఎత్తి పోతల పథకాల మరమ్మతులకు, డబల్ రోడ్ల నిర్మా ణానికి, గ్రామపంచాయతీ పక్కా భవనాలు, అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు, ఇందిరమ్మ గృహాల నిర్మాణము తదితర అభివృద్ధి పనులకు పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయగా పనులు వేగవంతంగా ముందుకు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు గాను హుజుర్నగర్, కోదాడ నియోజకవర్గ పరిధిలోని పలు దేవాలయాల పునరుద్ధరణతో పాటు మరమ్మతులకు గాను రాష్ట్ర ప్రభు త్వం 2 కోట్ల 88 లక్షల నిధులను మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు విడుదల చేయించారు.కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి సిఫార్సులతో పాటు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి చేసిన ప్రతిపాదనలకు అనుగుణంగా దేవాదాయ శాఖ సి.జే. ఎఫ్ నుండి నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.హుజుర్నగర్ నియోజకవర్గ పరిధిలోని హుజుర్నగర్ మండలం లింగగిరి గ్రామంలోని రామలింగేశ్వర స్వామి దేవాలయంకు 48 లక్షల 50 వేలు,కరక్కాయలగూడెం గ్రామంలోని సీతారామ చంద్రస్వామి దేవాలయంకు 50 లక్షలు,పాలకీడు మండలం గుడుగుంట్ల పాలెం గ్రామంలోని సీతారామచంద్రస్వామీ ఆలయంతో పాటు పార్వతి రామలింగేశ్వర ఆలయంకు 50 లక్షలు మంజూరు అయ్యాయి.అదే విధంగా ఉత్తమ్ పద్మావతి ప్రాతినిధ్యం వహిస్తున్న కోదాడ నియోజకవర్గ పరిధిలోని మోతె మండల కేంద్రంలోనీ సీతారామ చంద్రస్వామి దేవాల యంకు 25 లక్షలు,మునగాల మండలం తిమ్మా రెడ్డి గూడెం గ్రామంలోని సీతారామాంజనేయ స్వామి దేవాల యంకు 25 లక్షలు,అదే మండల పరిధిలోని ముకుం దాపురం గ్రామంలోని పార్వతి సమేత రామలింగేశ్వర ఆలయం కు 25 లక్షలు,కోదాడ మండలం గణపవరం గ్రామంలోనీ వర వర రంగనాయక స్వామి దేవాలయంకు15 లక్షలు,అదే మండల పరిధిలోని తమ్మరబండ పాలెం గ్రామంలోనీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయంకు 25 లక్షలు,నడిగూడెం మండలం కరివిరాల గ్రామంలోనీ చెన్నకేశవస్వామి దేవాలయంకు 25 లక్షల చొప్పున మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంజూరు చేయించారు.ఇదిలా ఉండగా హుజుర్నగర్,కోదాడ నియోజకవర్గాల పరిధిలోని పలు దేవాలయల పునరుద్ధరణ తో పాటు మరమ్మతులకు గాను ఏకకాలంలో 2.88 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించినందుకు ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## డబల్ బెడ్ రూమ్ నిర్మాణాల్లో పెండింగ్ పనుల ను పూర్తి చేయాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

నిర్వహించారు. . డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పురోగతి లో ఉన్న పనులపై సంబంధిత పంచాయతీరాజ్ ఈఈ ,, ఆర్ అండ్ బి ఈఈ ,డిఇ,ఏ ఇ లతో డబుల్ బెడ్ రూమ్ ల పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ లో పైప్ లైన్లు, కరెంటు, డ్రైనేజీ, వంటి చిన్న, చిన్న మౌళిక వసతులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రతి ఇంటికి కరెంటు, నీటి సరఫరా కనెక్షన్లు ఇవ్వాలన్నారు. కరెంటు స్తంభాలకు కనెక్షన్లు ఇచ్చి ప్రతి ఇంటికి త్వరగా విద్యుత్ వచ్చేలా చూడాలన్నారు. డ్రైనేజీ, తదితర సంబంధించిన పనులను త్వరగా పూర్తిచేసి ఉపయోగం లోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నల్లగొండ ప్రభాతవార్త జూలై 24 :



జిల్లాలో రానున్న మూడు రోజులు విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏదైనా అత్యవసర సమయంలో తప్ప బయట తిరగరాదని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. వర్షం కారణంగా ప్రయాణ సమయంలో వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉందని పరిమిత వేగంతో నడపాలన్నారు. అతివేగం వల్ల వాహనాలు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందన్నారు. చెట్ల కింద, పాడైన భవనాలు కింద, శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదన్నారు. వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు కరెంటు వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని, కరెంటు స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ ముట్టుకోరాదని కోరారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్దకు వెళ్ళరాదన్నారు. నది,నీటి వాగుల్లోకి చేపల వేటకు వెళ్లవద్దని తెలిపారు. పిల్లలను, వృద్ధులను ఒంటరిగా బయటకు పంపవద్దని చెప్పారు. జిల్లా పోలీసు శాఖ 24/7 ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటుందని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కి కాల్ చేయాలని కోరారు.

## మూసి పరివాహక ప్రాంత ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

**మూసి ప్రాజెక్టు ఈఈ వెంకట రమణ**

ప్రభాతవార్త కేతేపల్లి జూలై 24

మూసి ప్రాజెక్ట్ పరివాహక ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మూసి ప్రాజెక్ట్ ఈఈ వెంకటరమణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు,మూసి ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల వల్ల మూసి ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చి చేరుతుందని, ప్రస్తుతం మూసి రిజర్వాయర్ లోకి 1427 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుందని ఆయన తెలిపారు. వరద వచ్చి చేరుతున్న కారణంగా శుక్రవారం ఉదయం ప్రాజెక్ట్ యొక్క రెండు క్రస్ట్ గేట్ల నుంచి 1260 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయడం జరుగుతుందని ఆయన వివరించారు, రిజర్వాయర్ లోకి వచ్చే వరద ప్రవాహం పెరిగినట్లయితే తదనుగుణంగా ప్రాజెక్టు తలుపులు తెరవాల్సి ఉంటుందనిఆయనతెలిపారు,నల్లగొండ సూర్యపేట జిల్లాలోని ఈ క్రింది మూసీ నది పరివాహక ప్రాంత గ్రామస్తులందరూ జాగ్రత్తగా ఉండాలని,మూసీ నదిలోకి రాకపోకలు జరుపవద్దని, తమ పశువులను నీటిని తాపడం కోసం గాని ఏటిలోకి తీసుకుపోవద్దని ఆయన రైతులను హెచ్చరించారు,నల్లగొండ జిల్లాలోని బొప్పారం, కాసనకోడు, చీకటి గూడెం, కొత్తపేట, ఉప్పలపహాడ్, కొప్పోలు , భీమారం, అమంగల్, లక్ష్మీదేవి గూడెం,రావులపెంట, రాజాపేట, నరసింహులు గూడెం, తక్కెళ్ళపాడు, కాల్వపల్లి, ఆఖ్లగడవ, రాయలపాలెం, ముల్కల కాల్వ,కేశవాపూర్ ,తుంటకుంట విల్లా వాదపల్లి గ్రామాల ప్రజలు, సూర్యాపేట జిల్లాలోని రత్నాపురం, రామవరం, హనుమంతండా,వెంకటాపూర్, టేకుమట్ల, నంద్యాల గూడెం కొంకతిమన్నారం సర్కిల్ పేట కా సరబాద్, అనాజపురం, అనంతారం,దోసపాడు, సజ్జాపురం, గంటా వారి గూడెం,ఎల్లారం,సోమవారం, చింతకుంట్ల, పుల్గంబండ తండా, మూసి ఒడ్డు సింగారం, సింగారం,ఎల్లాపురం,శూన్యం పాడుఈ గ్రామాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, మూసిఏరు లోనికి వెళ్ళొద్దని ఆయన హెచ్చరించారు.

## నల్గొండ జిల్లాలోని మూసి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త, జూలై 24:** మూసి ప్రాజెక్ట్‌కు ఎగువ నుండి నిరంతరంగా నీరు వచ్చి చేరుతున్నందున ఈ నెల 25 న ఉదయం 8 గంటలకు మూసి ప్రాజెక్టు క్రస్ట్ గేట్లను ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల మూసి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు.ప్రస్తుతం మూసీ నదిలోకి 1427 క్యూసెక్కుల ప్రవాహం నమోదవుతున్నదని , ఈ నేపథ్యంలో, రిజర్వాయర్ నీటిమట్టం 645.00 అడుగుల పూర్తి స్థాయికి బదులుగా, 643.00 అడుగుల వద్ద నిర్వహించడానికి గాను రేపు, అనగా జూలై 25 న ఉదయం 8:00 గంటలకు మూసి ప్రాజెక్ట్ క్రెస్ట్ గేట్లను ఎత్తి 1260 క్యూసెక్కుల నీటిని మూసి నదిలోకి విడుదల చేయనున్నట్లు తెలిపారు. అందువల్ల నల్గొండ జిల్లాలలోని మూసి నది పొడవునా ఉన్న ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, నదిలోకి మనుషులను , పశువులను పంపవద్దని కోరారు. ముఖ్యంగా జిల్లాలోని కేతేపల్లి,మాడుగులపల్లి,మిర్యాలగూడ మండలాల్ పరిధిలోని బొప్పారం, కాసనగోడే,చీకటిగూడెం, కొత్తపేట, ఉప్పలపహాడ్, కొప్పోల్, భీమారం, అమనగల్, లక్ష్మీదేవి గూడెం, రావులపెంట, రాజపేట, నర్సింహులగూడ, తక్కెలపాడు, కల్వపల్లి, ఆలగడప, రాయన్‌పాలెం, ముల్కల్ కల్వ, కేశవాపూర్, తుంటు కుంటవిల్ల, వాడపల్లి, వజీరాబాద్ గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు

## కుల నిర్మూలనే గుర్రం జాషువాకు నివాళి



**నాగార్జునసాగర్ ప్రభాతవార్త జూలై 24** స్థానిక కళాశాలలో గుర్రం జాషువా వర్ధంతిని పురస్కరించుకొని దాసి సుదర్శన్ స్మారక చిత్ర కళా నిలయం ఆధ్వర్యంలో సాహితీ సదస్సుకు ముఖ్య అతిథిగా విద్యావేత్త కస్తూరి ప్రభాకర్ పాల్గొని ప్రసంగించారు. శతాబ్దపు క్రితమే తన రచనలతో జాషువ ప్రజలను మేల్కొలిపాడు అన్నారు. వైవిధ్యమైన రచనలతో సమాజం లో ఒక చైతన్యానికి ఒక ప్రతీకగా నిలిచాడని కొనియాడారు. వ్యవస్థలో అనేక అసమానతలకు కులం కారణమైనందున కులరక్కసిని నిర్మూలించడమే ఆయనకు నివాళి అవుతుంది అన్నారు. సదస్సుకు ముందు విద్యార్థులకు వ్యాస రచన పోటీ నిర్వహించారు. వారికి మట్టి మనిషి పాండురంగరావు, దాసి సుదర్శన్ సతీమణి స్వాతంత్రమ్మ బహుమతులు ప్రధానం చేసి ప్రోత్స హించారు.

## యువతకు మార్గ నిర్దేశకులు కేటీఆర్

మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**కట్టంగూర్, జూలై 24 ప్రభాతవార్త,** తెలంగాణలో ఐటీకి బ్రాండ్ అంబాసిడర్ గా ఉండి యువతకు మాజీ మంత్రి, టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మార్గ దర్శకంగా నిలిచారని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. గురువారం కట్టంగూర్ మండలానికి చెందిన పలువురు బిఆర్ఎస్ మండల నాయకులు, యూత్ కార్యకర్తలు, కేటీఆర్ జన్మదినం సందర్భంగా రక్తదానం నిర్వహించారు. ఈ సందర్భంగా చిరుమర్తి మాట్లాడుతూ ప్రజలందరి ఆశీర్వాదంతో కేటీఆర్ నిండ నూరేళ్ల ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిం వారు. నేడు యువత అంతా కేటీఆర్ బాటలో పరిగెడుతున్నారని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, టిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, పామనుగుండ్ల మాజీ సర్పంచ్ వద్దే సైదిరెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాల నరసింహ గౌడ్, మాజీ వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి, బిఆర్ఎస్ మండల నాయకులు నోముల వెంకటేశ్వర్లు, చొగోని జనార్ధన్, అంతటి శ్రీను, పోగుల అంజయ్య, ఎరుకల మల్లేష్ గౌడ్, అయితగోని సైదులుగౌడ్, అంతటి గణేష్, పోగుల సాయికుమార్, పెద్ది మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

పెద్దవూర జూలై 24 ప్రభాతవార్త



మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జటావత్ రవి నాయక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి,మొక్కలు నాటి.., పెద్ద ఎత్తున బాణాసంచాలు కాల్చి కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతోపాటు ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు మెండే సైదులు, ఎస్టీ సెల్ అధ్యక్షులు రవి నాయక్,, టిఆర్ఎస్వీ మండల అధ్యక్షులు చిన్నపాక రమేష్, ఏఎంసి మాజీ డైరెక్టర్లు పొదిల్లా శ్రీనివాస్ ,రాంబాబు , గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస చారి, శశిధర్ రెడ్డి, ,భాషా నాయక్, సర్పంచ్ శ్రీను , మహేష్, జానపాటి శ్రీనివాస్, రమావత్ దస్రు, బాలా , నడ్డి సత్యం, అశోక్ , మంజి నాయక్, ముదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

పెద్ద అడిశర్లపల్లి, 24 జూలై ప్రభాతవార్త:



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు 48వ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్గూరి వల్లపు రెడ్డి కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గొప్ప విజన్ ఉన్న నాయకుడు కేటీఆర్ అని అదే విధంగా హైదరాబాద్ ఐటి రంగంలో అనేక దేశ విదేశాల నుంచి వివిధ కంపెనీలను తీసుకువచ్చి ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించిన నాయకుడు కేటీఆర్ అని ఆయన వ్యాఖ్యా నించారు. కేటీఆర్ ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అర్వపల్లి నరిత నరసింహ,మాజీ సర్పంచ్ మునగాల అంజిరెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి మహేందర్,ఐరగదిండ్ల రామకృష్ణ, రాయన బోయిన శీను, రమావత్ హరినాయక్, సిఎస్ ఫౌండేషన్ చైర్మన్ గోలి గిరి, రవి నాయక్, కర్నాటి రవి, కృష్ణారెడ్డి, ధర్మాపురం కోటి, పేర్ల రవి, గోర్ల వెంకటయ్య బొల్లిగోర్ల పృథ్విరాజ్, తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**చిట్యాల రూరల్, జూలై 24, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని చిట్యాల మండలంలోని గుండ్రాం పల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన వేడుకల్లో పార్టీ రాష్ట్ర నాయకుడు రాచకొండ కిష్టయ్య హాజరై కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కేటీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి.. లాంగ్ లీవ్ కేటీఆర్ అంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేటీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, భవిష్యత్తులో ఆయనకు మరింత ఉన్నత పదవులు రావాలని, నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాం అని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ కోయగూర నరసింహ గౌడ్, రైతుబంధు సమితి మాజీ చైర్మన్ భీమిలి చిన్న వెంకట్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు బుస్సు భిక్షపతి, రత్నం నరసింహ, చెరుకుపల్లి సాయిలు, ఎండి వాజిద్, గాలిబ్, బొడిగె రవీందర్, సాయి, రెడపాక సురేష్, అంబాల మారయ్య, రాచకొండ ఐలయ్య, బొడిగె సాయికుమార్, అఖిల్, పవన్, వసంత్, రాచకొండ వెంకటేశం, రాచకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## భార్య వేధింపులు భరించలేక భర్త ఆత్మహత్య

నల్గొండ రూరల్ జూలై 24, ప్రభాత వార్త:



నల్గొండ మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన గంగదారి నరేష్ (39) కి నాంపల్లి మండలం గట్ల మల్లేపల్లికి చెందిన విజయతో 2014 సంవత్సరంలో వివాహం జరిగినది. వారికి ఒక కుమారుడు ఆయాన్ 11 సంవత్సరాలు, కుమార్తె అబిజ్ఞ సంతానం కలదు. గంగదారి నరేష్ నల్గొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డు నందు సూర్య మోటార్స్ పేరుతో కార్ మెకానిక్ షాప్ నడిపిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో విజయ ప్రతి చిన్న విషయంలో నరేష్ తో గొడవకు దిగుతూ ఇష్టం వచ్చినట్టు తిడుతుఉండేది. నరేష్ ని విజయ మానసికంగా వేదించడంతో నరేష్ మద్యానికి బానిసైనాడు. నరేష్ బాగా మద్యం సేవించడం వలన తన ఆరోగ్యం కూడా దెబ్బతిన్నది. ఈ క్రమంలో నిన్న 23/7/2025 బుధవారం రోజున ఉదయం 6:00 గంటల సమయంలో విజయ మానసిక వేధింపులు భరించలేక మద్యానికి బానిసైన నరేష్ గడ్డి మందు తాగగా హాస్పిటల్లో జాయిన్ చేశారు. నల్గొండ ప్రభుత్వ హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ గురువారం 24/7/2025 రోజున ఉదయం 5:40 గంటలకు సమయంలో చనిపోయినాడు. పై విషయంలో మృతుని తల్లి గంగాధరి లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని నల్గొండ రూరల్ ఎస్సై దొంగరి సైదా బాబు తెలియజేశారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

నల్గొండ రూరల్ జూలై 24, ప్రభాతవార్త:



నల్గొండ మండలం ముషంపల్లి గ్రామానికి చెందిన అప్పాల పావయ్య కు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు సంతానం. కుమారుడు కోటేష్ పుట్టుకతో మూగవాడు. చాలా కాలం నుండి కోటేష్ కు సంబంధాలు చూస్తున్న మూగవాడనే కారణంతో ఎవరు పిల్లనివ్వకపోవడంతో అప్పల పావయ్య, వయస్సు 52 సంవత్సరాలు మద్యానికి బానిసైనాడు. పై విషయంలో జీవితంపై విరక్తి చెంది వ్యవసాయ పొలం వద్ద నిన్న అనగా తేదీ 23 07 2025 రోజున రాత్రి సమయంలో పెస్టిసైడ్ మందు తాగగా, హాస్పిటల్ తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయినాడు.పై విషయంలో భార్య కళమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని నలగొండ రూరల్ ఏఎస్సై లాజర్ తెలియజేశారు.

## ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలి



**పెద్దవూర జూలై 24 ప్రభాతవార్త** ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి రామ చంద్రయ్య అన్నారు. గురువారం గ్రంథాలయ నిర్వాహణ పై ఉపాధ్యాయులకు నాగార్జునసాగర్ లో నిర్వహించిన పెద్దవూర మండలం లోని అన్ని కాంప్లెక్స్ ల పరిధిలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ అన్ని పాఠశాలలో తప్పనిసరిగా గ్రంథాలయం నిర్వహించి, గ్రంథాలయం కమిటీలను ఏర్పాటు చేయాలనీ పుస్తకపఠ నము అనంతరం మూల్యాంకణం చేయడం మరువవద్దని తెలిపారు. అలాగే అన్ని పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్ అమలులో భాగంగా బేస్ లైన్ టెస్ట్ రిజల్ట్స్ ను నుతెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ లో అప్లోడ్ చేయాలని కోరారు. మండల నోడల్ అధికారి శేషు మాట్లాడుతూ మండలం లోని అన్ని పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్ అమలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో చలకుర్తి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు యూనీస్, , వెల్మగూడెం కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు శ్రీనివాసులు,, పులిచర్ల కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు సుదర్శన్, రిసో ర్స్ పర్సన్స్ పాపిరెడ్డి, దేవేందర్ దుర్గాప్రసాద్ నరసింహ, సహదేవి, శైలేష్, అబ్బాస్, వెంకన్న లు, పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ను తిరిగి ముఖ్యమంత్రిగా చూడాలని తెలంగాణ ప్రజల కోరిక

*కోదాడ, జూన్ 24, ప్రభాతవార్త:*

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక చేతులు ఎత్తేసిన కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజల విరక్తి చెంది. ఆ పార్టీనీ గెలిపించినందుకు పశ్చాత్తాపం పడుతున్నారని, కెసిఆర్ ను తిరిగి ముఖ్యమంత్రి చేసేందుకు ప్రజలు ఆత్రుతగా ఎదురు చూస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, కోదాడ నియోజకవర్గ టిఆర్ఎస్ ఇంచార్జి బొల్లం మల్లయ్య యాదవ్ స్పష్టం చేశారు. గురువారం టిఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు సందర్భంగా తన నివాసంలోపార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలోఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ 10 సంవత్సరాల హయాంలో అన్ని రంగాలను రికార్డు స్థాయిలో అభివృద్ధి చేసిందని ,ఎన్నికల్లో ఇవ్వని హామీలను కూడా అమలు చేసిందని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తప్పు చేశామని ప్రజలు ఇప్పటికే అవగతం చేసుకున్నారని పేర్కొన్నారు. స్థానికంలో





నియోజకవర్గ వ్యాప్తంగా స్థానిక స్థానిక సంస్థలు, పిఏసిఎస్ తదితర ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు ఏకగ్రీవం చేసిన ఘనత తమదేనన్నారు. అన్ని వర్గాలను వంచించిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఓడించేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి మెజార్టీ స్థానాలు గెలిపించుకోవడమే మాజీ మంత్రి కేటీఆర్ కు మనమిచ్చే పుట్టినరోజు కానుక అని అన్నారు. టిఆర్ఎస్ పార్టీలో లబ్ధి పొంది కాంగ్రెస్ లో చేరిన కొంతమంది స్వార్థపరుల పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలలా తయారైందని, ఎందుకు పార్టీ మారామా అని తలలు బాదుకుంటున్నారన్నారు. జెండా మోసిన వారికి భవిష్యత్తులో సముచిత ప్రాధాన్యం లభిస్తుందని, ఈ అంశంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, క్షేత్రస్థాయిలోకాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఆరూ గ్యారంటీలను అమలు చేయలేని వారికి ఓట్లు అడిగే అర్హత లేదని ఎక్కడికి అక్కడ కాంగ్రెస్ నేతలను నిలదీయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎస్.కె. నయీమ్, మాజీ కౌన్సిలర్లు చంద్రశేఖర్, లలిత, వెంకట్ ,టిఆర్ఎస్ నాయకులు భూపాల్ రెడ్డి, చింత కవిత ,భాగ్యమ్మ,కర్ల సుందర్ బాబు, ఇమ్రాన్, ఉపేందర్, కాసాని మల్లయ్య గౌడ్, ఉపేందర్ గౌడ్, శ్రీనివాస్, చలిగంటి వెంకట్, గోపాల్, దొంగరీ శ్రీనివాస్, రాజేష్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు



*మునగాల జులై 24 ప్రభాతవార్త*

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, యువ నేత, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు వేడుకలు గురువారం మండల కేంద్రంలోని స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్ కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం నిర్వహించిన సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్ మాట్లాడుతూ నాడు తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్ష కోసం కెసిఆర్ పెట్టిన ఉద్యమ పార్టీ టీఆర్ఎస్ జెండాను తండ్రికి తగ్గ తనయుడుగా కేటీఆర్ భుజాన వేసుకుని ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పోరాడి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే విధంగా రాష్ట్రాన్ని సాధించారని అన్నారు .రాష్ట్ర అవతరణ అనంతరం 10 సంవత్సరాల కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశారని తెలిపారు . భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీకి దశ దిశా కల్వకుంట్ల తారక రాముడే అని ఆయన నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ రానున్న కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో విజయాలను సొంతం చేసుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మునగాల పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, ఆకుపాముల పిఎసిఎస్ చైర్మన్ రామ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కోల.ఉపేందర్, ఇంద్ర శేఖర్ రెడ్డి, ఎల్ పి రామయ్య, చీకటి శ్రీను, నల్లపాటి నాగరాజు, గడ్డంలింగయ్య, వేట శివాజీ, వి నరసింహారావు, ఎల్ పి రాజేష్, దొంగరి శ్రీను,సైదా, వెంకట్ రెడ్డి నాగుల్ మీరా, రచ్చ శ్రీను, లక్ష్మయ్య, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్....

*.కోదాడ, జులై 24, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని ద్వారకుంట శివారులోని ఖాళీ ప్రదేశంలో పేకాట ఆడుతున్న వ్యక్తులను నమ్మదగిన సమాచారం మేరకు రూరల్ పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దోరకుంట గ్రామ శివారులోని అశోక్ లేలాండ్ షోరూమ్ వెనక గల ఖాళీ ప్రదేశంలో కోదాడ పట్టణానికి చెందిన మాదంశెట్టి సత్యనారాయణ, తమ్మర గ్రామానికి చెందిన లెక్కల నరసింహారావు ఇరువురు కలిసి డబ్బులు పెట్టి పేకాట ఆడుతుండగా నమ్మదగిన సమాచారం ప్రకారం ఎస్సై గోపాల్ రెడ్డి సిబ్బంది తో దాడి చేసి వారిని పట్టుబడి చేసి వారి వద్ద ఉన్న 5450 రూపాయలు నగదు, రెండు సెల్ ఫోన్లు, ఒక మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి



*నడిగూడెం, జూలై 24, ప్రభాతవార్త:*

మండలం లోని జడ్పిటిసి ,అన్ని ఎంపీటీసీ స్థానాలను కైవసం చేసుకునే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలి అని ఎన్నికల కన్వీనర్ వంగవీటి శ్రీనివాసరావు అన్నారు. స్థానికంగా గురువారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలన్నారు. ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి మెజార్టీ స్థానాలను కైవసం చేసుకోవాలన్నారు. మండల ఎంపీటీసీ ఇంచార్జ్ ఓరుగంటి పురుషోత్తం మాట్లాడుతూ అన్ని ఎంపీటీసీ స్థానాలలో పోటీ చేసి గెలిచే విధంగా మండల నాయకులు కార్యకర్తలు కష్ట పడి పనిచేసి పార్టీ నీ బలోపేతం చేయాలి అని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బండారు వీరబాబు, జడ్పీటీసీ ఇంచార్జి మూలగ బిక్షం రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు సుంకర లింగా రెడ్డి, నాగేంద్ర చారి, కొండ్లె రవి,ప్రధాన కార్యదర్శి రౌతు కళ్యాణ్, కేశగాని పాపయ్య, ఉపాధ్యక్షులు,నుకపొంగు గురవయ్య , మామిడి రామకృష్ణ, కోశాధికారి రాజుల వినోద్ కుమార్, గోపాల కృష్ణ, దుస్స గోపీ, భిక్షపతి, కాసాని వినోద్ ,సతీష్, ఆనంద్, వీరన్న గౌడ్, రాముడు, ఉపేంద్ర కుమారి, గుండుజు ఉపేందర్, గోపిరెడ్డి, బూత్ అధ్యక్షులు,మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి వినతి



*మునగాల జులై 24 ప్రభాతవార్త*

పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాలు యూటీఎఫ్, టిపిటిఎఫ్ సంఘాల ఆధ్వర్యం లో గురువార తహసీల్దార్ రామకృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్ బిక్షం, యుటిఎఫ్ మండల అధ్యక్షుడు వై విక్రం రెడ్డి మాట్లాడుతూ ప్రధానంగాజీవో నెంబర్25 ను సవరించి ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరూ ఉపాధ్యాయులు ఉండే విధంగా సవరించాలన్నారు.అన్ని పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని,రిటైర్డ్ అయిన ఉపాధ్యాయుల పెన్షనరీ బెనిఫిట్స్ ను వెంటనే విడుదల చేయాలని ,సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను పునరుద్ధరిం చాలి,పిఆర్సి నివేదికను తెప్పించుకొని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ప్రవీణ్,నాగ బ్రహ్మాచారి, రామకృష్ణ పాల్గొన్నారు.

కోదాడ వార్త



## వేతనాలు చెల్లించాలని డిమాండ్

*నడిగూడెం, జూలై 24, ప్రభాతవార్త:*

మండల ఫీల్డ్ అసిస్టెంట్ల కుటుంబాలు గత నాలుగు నెలలుగా జీతాలు రాక పస్తులు ఉంటున్నారని వెంటనే నిధులు విడుదల చేసి చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లకొండ సత్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం జరిగిన ఫీల్డ్ అసిస్టెంట్లు సమావేశంలో ఆయ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఉపాధి హామీ పథకాన్ని పనిలేని రోజులలో పేదవాడికి ఇంత అన్నం పెట్టి ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయాలని దురుద్దేశంతో సగం నిధులను రద్దుచేసిందని అన్నారు.ఎంతో కష్టపడి పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు, సిబ్బందికి జీతాలు ఇవ్వకుండా ఇబ్బందుల గురి చేస్తున్నారని ఫీల్డ్ అసిస్టెంట్ ల న్యాయమైన డిమాండ్స్ను పరిష్కరించాలన్నారు.ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం 18000/ ఇవ్వాలని, 4779 (జీవో ) సర్క్యులర్ ను రద్దు చేయా లని,తొలగించిన గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని,కేటగిరి వ్యవస్థను రద్దు చేయాలి అందరికీ సమాన వేతనం ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ కొరత శ్రీనివాస్ ఫీల్డ్ అసిస్టెంట్ మండల అధ్యక్షుడు కొరట్ల .వెంకటేశ్వర్లు, నక్క పద్మావతి,రెడ్డి సులోచన, నెమ్మది సుధాకర్,ఎస్.కె మాసంబీ, ఆదిలక్షి మ్మ,విజయ,వెంకన్న, సీతారాం రెడ్డి,వీరాంజనేయులు, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం



*...కోదాడ, జులై 24, ప్రభాతవార్త:*

విద్యారంగ సమస్యల పరిష్కారానికి టిఎస్ యూటీఎఫ్ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు ఎన్ నాగేశ్వరావు, పి పాండురంగా చారీ లు అన్నారు. గురు వారం మండల పరిధిలోని చిమిర్యాల, దోరకుంట, నల్లబండ గూడెం,మంగలి తండా గ్రామాల్లోని పాఠశాలల్లో సంఘ సభ్యత్వ నమోదు నిర్వహించి మాట్లాడారు. విద్యారంగ సమస్యల పరిష్కారం లో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉందన్నారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ టీఎస్ యుటిఎఫ్ ధ్యేయం అని, సంఘ సభ్యులుగా విద్యారంగ పరి రక్షణ కు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలన్నారు. ఉపాధ్యాయులకు బదిలీలు పదోన్నతులు నిర్వహించాలన్నారు. మన ఊరు మనబడి కింద పెండింగ్ లో ఉన్న భవనాలను పూర్తి చేయాలన్నారు. విద్యారంగ సమస్యలపై టీఎస్ యుటిఎఫ్ నిరంతరంగా పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు మైసయ్య, శ్రీనివాసరావు, నరసింహారావు, హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*మునగాల జులై 24 ప్రభాతవార్త*

మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వాహనదారులు, రైతులు, ప్రయాణికులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని తెలిపారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు,ముట్టుకోకుండా, చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో చిన్నపిల్లలు, వృద్ధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రయాణ సమయంలో రోడ్లు, వంతెనలు తెగిపోయిన రాకపోకలకు ఆటంకాలు ఎదురైతే పోలీస్ అధికారులకు తెలపాలని కోరారు. చెరువులు, వాగులు, కుంటలు, నీటితో నిండి ఉప్పొంగి ప్రమాద స్థాయిలో ప్రవహించినప్పుడు వాటిని దాటే సాహసం చేయరాదన్నారు.పాత పాడుబడ్డ ఇళ్లలో నివసించరాదని,బావుల వద్ద జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో ప్రజలు 100 కాల్ చేస్తే ప్రత్యేక సేవలు అందించేందుకు పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉంటారని అన్నారు.

# కార్పొరేట్ల కనుసన్నల్లో మోదీ ప్రభుత్వం

## వ్యవసాయ కార్మిక సంఘం ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి బి. వెంకట్

*బీబీనగర్, జులై 24 ప్రభాతవార్త:*

నాడు దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా క్విట్ ఇండియా నినాదంతో జరిగిన పోరాట స్ఫూర్తితో నేడు మోడీ ప్రభుత్వ అనుకూలమైన కార్పొరేట్స్ కు వ్యతిరేకంగా ఆగస్టు నెలంత దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న కిట్ కార్పొరేట్స్ కార్యక్రమంలో పేదలు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, కర్షకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని పి.ఆర్.జి ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలకు ముఖ్యఅతిథిగా బి.వెంకట్ పాల్గొని మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం చాలా దారుణంగా కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవసాయ రంగంలో మార్పులు తెచ్చి దేశ సంపదను వారికి దోచిపెట్టే విధంగా కీలకమైన వ్యవసాయ రంగాన్ని కాజేయడానికి ప్రయత్నిస్తుందని విమర్శించారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలు, పేదల సంపదను దోచుకుంటున్న కార్పొరేట్లను తరిమికొట్టి, వ్యవసాయ రంగాన్ని కాపాడుకొని, గ్రామీణ పేదలను రక్షి ంచుకుందామని పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం బహుళ జాతి కంపెనీలకు తలొగ్గి మన వ్యవసాయాన్ని దివాళీ తీహించాలనే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అమెరికా ట్రంప్ ప్రభుత్వానికి బార్లు తెరిచి వారి యొక్క వ్యవసాయ ఉత్పత్తులను మన దేశంలో ప్రవేశపెట్టడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు మనదేశంలోకి వస్తే ఇక్కడ మన రైతులు పండించే గోధుమలు, మొక్కజొన్న ఇతర వ్యవసాయ ఉత్పత్తులను కొనే నాధుడు ఉండడని దీనివలన మన ఆహార భద్రతకే ముప్పు ఏర్పడే పరిస్థితి ఉందని అన్నారు. దీనిని ప్రజలందరూ తిప్పి కొట్టాలని సూచించారు. మరోపక్క ఆహార భద్రతలో భాగంగా ఇప్పుడు ఇస్తున్న సరుకులను ఇవ్వకుండా నగదు బదిలీని చేయాలని చూస్తున్నాడని దీని ద్వారా అంబానీ అదాని ఆస్తులను మరింత పెంచడానికి మోడీ ప్రయత్నాలు కొనసాగిస్తున్నడని విమర్శించారు. దేశంలో 25 కోట్ల ఫుడ్ కార్డులు, 85 కోట్ల మంది లబ్ధిదారులు ఉన్నారని వీరందరికీ వ్యవసాయ రంగంలోకి కార్పొరేట్ శక్తులు వస్తే నష్టం




జరుగుతుందని తెలిపారు. రైతులు, కౌల్ రైతులు దానిమీద ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కూలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. దేశంలో మోడీ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కూడా ఎత్తివేయడానికి కుట్రలు చేస్తున్నారని కొలతల ద్వారా కూలీలకు డబ్బులు చెల్లిస్తున్న మోడీ ప్రభుత్వం ఎందుకు రోజుకు రెండుసార్లు పని ప్రదేశంలో కూలీలను ఫోటో తీయాలని విధానాన్ని ప్రవేశపెట్టారని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఆ విధానాన్ని రద్దుచేసి సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీటి సాధన కోసం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఐక్య ఉద్యమాలు చేపడతామని అందుకు అన్ని వర్గాల ప్రజలు ప్రజా సంఘాలు కలిసి రావాలని వెంకట్ పిలుపునిచ్చారు. ఈ సమావేశాల్లో రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు రాష్ట్ర ఆఫీస్ బెరర్స్ బుర్రి ప్రసాద్, బొప్పని పద్మ, నారీ ఐలయ్య, పొన్నం వెంకటేశ్వరరావు, కొండమడుగు నర్సింహ, ములకలపల్లి రాములు, జగన్, జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు, సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, గంగాదేవి సైదులు, రాచకొండ రాములమ్మ, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిరుపంగి స్వామి, కూకుట్ల చొక్కాకుమారి, పల్లెర్ల అంజయ్య, జిల్లా కమిటీ సభ్యులుగాడి శ్రీనివాస్, కొండాపురం యాదగిరి, దొడ్డి బిక్షపతి నాయకులు ఎరుకల బిక్షపతి, మేకల బాబు, ఓవల్దాస్ సతీష్, సతీష్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

*అడ్డగూడూరు, జూలై 24 ప్రభాత వార్త:*

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను గురువారం అడ్డగూడూరు పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి నేతృత్వంలో ఆపార్టీ నేతలు, కార్యకర్తలు కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి ఒకరికొకరు పంచుకున్నారు. కేటీఆర్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, మాజీ పీఏసీఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, నాయకులు పూలపెల్లి జనార్ధన్ రెడ్డి, మాథాను ఆంథోని, కడారి సైదులు, పాశం విష్ణువర్ధన్ రావు, నాగులపెల్లి దేవగిరి, గజ్జెల్లి రవి, వడకాల రణధీర్ రెడ్డి, పరమేష్ గూడెపు, బాలెంల బాబుమహాజన్, మందుల కిరణ్, తోట భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు న్యాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందించాలి

*వలిగొండ 24 ప్రభాతవార్త :*



ఫెర్టిలైజర్ విత్తన విక్రయ దుకాణదారులు రైతులకు నాణ్యమైన ఎరువులు విత్తనాలు అందించాలని ఎంపీడీవో జలంధర్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం స్థానికంగా ఉన్న ఫెర్టిలైజర్ విత్తన విక్రయ షాపులను తనిఖీ చేశారు. ఎరువులు, విత్తనాలు, స్టాక్ బోర్డులను, రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణాలలో స్టాక్ ఎరువులు, విత్తనాలు సక్రమంగా రైతులకు అందజేస్తున్నారని సంతృప్తి వ్యక్తం చేశారు. యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దని స్టాక్ అధికంగా ఉందని రైతులు అధిక మొత్తంలో యూరియా తీసుకొని స్టాక్ చేసుకోవద్దని సూచించారు. రైతులు తమ ఆధార్ కార్డు, భూమి పాసుబుక్కులను దుకాణదారులకు అందించి సహకరించాలని, ఏ రైతుకు ఎంత మొత్తంలో ఎరువులు అందజేశారో తెలిసేందుకే ఈ ఆధార్ పాస్ బుక్కులు తీసుకోవడం జరుగుతుంది. అందుకు సహకరించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

## ముత్యాలమ్మ తల్లి గుడి నిర్మాణానికి విరాళం

*వలిగొండ జూలై 25 ప్రభాతవార్త :*

మండలంలోని అరూర్ ఆవాస గ్రామం అప్పారెడ్డిపల్లి గ్రామంలో నిర్మిస్తున్న గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లి దేవాలయం నిర్మాణానికి డీసీసీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి 75,616 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బూర్ర నరసింహ, మత్స్యగిరిగుట్ట డైరెక్టర్ కొణితాల కరుణాకర్, సుక్క ముత్యాలు, మహిపాల్ రెడ్డి, పోలెపాక నరసింహ, కొప్పుల బాలరాజు, దామెర్ అంజయ్య, జిలుకల సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా సీతారామచంద్ర స్వామి వారి మాస కళ్యాణం


*సూర్యాపేట టౌన్, జూలై 24, ప్రభాతవార్త*

:జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీవేదాంత భజన మందిరంలో గురువారం సీతారామచంద్ర స్వామి వారికి ప్రత్యేక పంచామృత అభిషేకంతో పాటు మాస కళ్యాణంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మందిర అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వర రావు, మందిర ప్రధాన అర్చకులు ధరూరీ సింగరాచార్యులు మాట్లాడుతూ పునర్వసు నక్షత్రం సందర్భంగా ప్రతి నెల స్వామి వారి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక అభిషేకంతో పాటు కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళ్యాణం అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాదం అందించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మందిర కార్యదర్శి నకిరికంటి నాగరాజు, కోశాధికారి సోమా అశోక్, ఈగ వెంకటేశ్వర్లు, సోమా సుమన్, బీరవెల్లి రామ్మూర్తి, సోమా రవి, వాసా కృష్ణ, శీలా శంకర్, ఇల్లెందుల నవీన్, అంతటి శ్రీను, ఒరుగంటి శేఖర్, ధరూరి రాఘవాచార్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిరిపురం పాల సంఘం రద్దయినట్టు చేస్తున్న ప్రచారం సరికాదు

*రామన్నపేట, జూలై 24 ప్రభాతవార్త*

సిరిపురం పాల ఉత్పత్తిదారుల సంఘం ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎన్నికైన తనపై కొంతమంది వ్యక్తిగత కక్ష దృష్టిలో పెట్టుకొని పాల సంఘం రద్దయిందని తప్పుడు ప్రచారం చేయడం తగదని సిరిపురం పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు సిల్వేరు వెంకటయ్య అన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ గత నెల 30వ తేదీన ఎన్నికలు జరిగగా తాను ఎన్నికల్లో గెలిచినట్లుగా ఎన్నికల అధికారి నియామక పత్రం అందించారని, దీనిపై కొంతమంది పాలకవర్గం రద్దు అయినట్లు తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని నాకు ఎలాంటి నోటీసులు రాలేదని పాలకవర్గం రద్దు కాలేదని తెలిపారు. ఎవరిన్ని అడ్డంకులు సృష్టించినా రైతుల అభివృద్ధి కోసం కృషి చేస్తూ పాల సొసైటిని ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.



## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

*మోత్కూర్ జులై 24 ప్రభాతవార్త*

బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేకులు కట్ చేసి పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు జంగ శ్రీను, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు కొండ సోమల్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, జిల్లా నాయకులు మర్రి అనిల్ కుమార్, మంచ గోవర్ధన్, దాసరి తిరుమలేష్, దబ్బేటి శైలజ, గుంటి దేవ, సింగిల్ విండో డైరెక్టర్ లు పురుగుల మల్లయ్యా, సామ పద్మా రెడ్డి, కోక బిక్షం, జిల్లా యువజన నాయకులు కూరెళ్ళ పరమేష్, మొరిగాల శ్రీనివాస్, మహిళా విభాగం పట్టణ అధ్యక్షులు కట్ట ఇంద్రజ్యోతి, తీళిళీ్త్రమండల అధ్యక్షులు గణగాని రాజేష్, తీళిళీజు పట్టణ అధ్యక్షులు జంగ శివ, వార్డు అధ్యక్షులు అన్నదాసు విద్యాసాగర్, బోడ శ్రీను, చేతరాశి వెంకన్న, నకిరేకంటి శ్రీను, ఎలాగందుల అమరేందర్, తాటి లక్ష్మణ్, కొణతం మహేందర్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ లు పొన్నెబోయిన మచ్చగిరి, దాసరి నవీననవీన్ కుమార్, మైనారిటీ సెల్ నాయకులు ల్టీ జలాల్, ల్టీ అజిమొద్దిన్, కార్మిక విభాగం ఉపాధ్యక్షులు కూరెళ్ళ నాగరాజు, చెడిపెల్లి ఆనంద్, మున్సిపల్ ళీది సెల్ ప్రధాన కార్యదర్శి కూరెళ్ళ రమేష్, కొమ్ము సైదులు, యూత్ ఉపాధ్యక్షులు చుక్క అశోక్, బందెల శ్రీను, అన్నందాసు మచ్చగిరి, కల్వల శోభన్ బాబు, రుద్రపెల్లి గణేష్, బుర్ర వెంకన్న, చుక్క వెంకన్న, జంగ నరేష్, దాసరి నరేష్, ఎలేందర్, పాలడుగు గ్రామ శాఖ అధ్యక్షులు మర్రిపెల్లి చంద్రయ్య, కొంపెల్లి రమేష్, కొంపెల్లి మల్లేష్, దండెబోయిన నరేష్, మొరిగాల రాజయ్య, జాగిలాపురం ఉప్పలయ్య, బొల్లం చంద్రశేఖర్, బోడ భాస్కర్, బుంగ ముత్యాలు, జంగ కొమురయ్య, డా, నర్సింగరావు, మన్నె నరసింహ, రామలింగ కుమార్, మైనారిటీ సెల్ నాయకులు ల్టీ జలాల్, ల్టీ అజిమొద్దిన్, కార్మిక విభాగం ఉపాధ్యక్షులు కూరెళ్ళ నాగరాజు, చెడిపెల్లి ఆనంద్, మున్సిపల్ ళీది సెల్ ప్రధాన కార్యదర్శి కూరెళ్ళ రమేష్, కొమ్ము సైదులు, యూత్ ఉపాధ్యక్షులు చుక్క అశోక్, బందెల శ్రీను, అన్నందాసు మచ్చగిరి, కల్వల శోభన్ బాబు, రుద్రపెల్లి గణేష్, బుర్ర వెంకన్న, చుక్క వెంకన్న, జంగ నరేష్, దాసరి నరేష్, ఎలేందర్, పాలడుగు గ్రామ శాఖ అధ్యక్షులు మర్రిపెల్లి చంద్రయ్య, కొంపెల్లి రమేష్, కొంపెల్లి మల్లేష్, దండెబోయిన నరేష్, మొరిగాల రాజయ్య, జాగిలాపురం ఉప్పలయ్య, బొల్లం చంద్రశేఖర్, బోడ భాస్కర్, బుంగ ముత్యాలు, జంగ కొమురయ్య, డా, నర్సింగరావు, మన్నె నరసింహ, రామలింగం, తదితరులు పాల్గొన్నారు

# విద్యావ్యవస్థను వ్యాపారంగా మార్చే యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

*చింతపల్లి,24జూలై,ప్రభాతవార్త:*

విద్యావ్యవస్థను వ్యాపారంగా మార్చే యాజమాన్యాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్,విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షుడు కేతావత్ బాబురామ్ నాయక్ అన్నారు.గురువారం చింతపల్లి ఎంఈవో నీరుడు అంజయ్యకు వినతి పత్రం అందజేసి మాట్లాడుతూ మండలపరిధిలోని అనుమతులు లేకుండా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలు విద్యాచట్టాలను ఉల్లంఘిస్తున్నాయని,విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టేస్తున్నాయని ఆరోపించారు.గుర్తింపులేకుండా పాఠశాలలు



నడిపించడం, అనుమతిలేకుండా ఎల్‌కెజి,యుకేజి తరగతులు నిర్వహించడం,అధిక ధరలకు పబ్లికేషన్ పుస్తకాలు,యూనిఫాంలను బలవంతంగా అమ్మడం,అర్హతలేని టీచర్లను నియమించడం, పర్మిషన్ లేకుండా హాస్టల్స్ నడపడం,పాఠశాల సమీపంలో ఏర్పాటు చేసిన వైన్‌షాపులు, బెల్టుషాపులు,ఫంక్షన్‌హాల్స్ నడుపుతూ విద్యార్థులకు హాని కలిగే పరిస్థితులు సృష్టించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.విద్యావ్యవస్థను వ్యాపారంగా మార్చే యాజమాన్యాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని,అలాగే వారికి సహకరించే అధికారులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఎంఈవోకు వినతిపత్రం అందజేయడం జరిగిందని అన్నారు.తక్షణ స్పందనలేకపోతే జిల్లా,రాష్ట్రస్థాయిలో పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.

## గ్రంథాలయాల వినియోగం పెరగాలి

*చింతపల్లి,24జూలై,ప్రభాతవార్త:*

విద్యార్థుల్లో పఠనాసక్తి పెంపొందించడానికి పాఠశాల గ్రంథాలయం ముఖ్య పాత్ర పోషిస్తుందని అందుకు అనుగుణంగా ప్రతి పాఠశాలలో గ్రంథాలయాల వినియోగం పెరగాలని మండల విద్యాధికారి నీరుడు అంజయ్య సూచించారు.గురువారం స్కూల్‌కాంప్లెక్స్ మొదటి సమావేశం ఘడియ గౌరారం హైస్కూల్లో ఎంఈవో అధ్యక్షతన



నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని అన్నారు.పాఠశాలల్లో విద్యార్థులకు విధిగా గ్రంథాలయ పుస్తకాలు చదివించడానికి ప్రత్యేక పీరియడ్ కేటాయించాలని సూచించారు.ప్రతి పాఠశాలలో పఠనోత్సవ కార్యక్రమాలను నిర్వహించాలని,విద్యార్థులచేత గ్రంథాలయ పుస్తకాలను చదివించాలని తెలిపారు.దీనివల్ల విద్యార్థులకు పఠన అవగాహన కలిగి చదువుపై ఆసక్తి పెరుగుంతుందన్నారు. గ్రంథాలయ పుస్తకాల వినియోగంపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కృష్ణమ్మ,రిసోర్స్ పర్సన్‌లు కృష్ణారెడ్డి,సుగుణ,ప్రభాకర్‌రెడ్డి, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి

*చింతపల్లి,24జూలై,ప్రభాతవార్త:*

ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి తీసుకువచ్చిందని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి కార్యాలయంలో భూ భారతి కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం మండల పరిధిలోని వర్కాల,పోలేపల్లి రాంనగర్ గ్రామాలలోని పునరావాస భూములను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతిద్వారా గ్రామాలలో



నెలకొన్న భూ సమస్యలను సులువుగా పరిష్కరించుకోవచ్చన్నారు.

గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను గ్రామస్థాయిలో రెవెన్యూ అధికారులు త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు.పునరావాస నిర్మాణం కొరకు మండలంలోని అసైన్డ్ భూములను పరిశీలించినట్లు పేర్కొన్నారు.గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యలను పూర్తి స్థాయిలో త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు.ఆయన వెంట దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి,తహసీలత్దార్ రమాకాంత్ శర్మ,డిప్యూటీ తహసీల్దార్ హర్షద్,ఆర్ఐ సునీతతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు

*గట్టుప్పల్ 24జూలై,ప్రభాతవార్త:*

గట్టుప్పల్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ ఐటిశాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పార్టీ నాయకులు కేక్ కట్‌చేసి కెటిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి అవ్వారి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో కెసిఆర్,కెటిఆర్ అండగా నిలిచారని,రాష్ట్ర సాధనలో కెటిఆర్ పాత్ర మరువలేనిదని అన్నారు.రాష్ట్రం ఏర్పాటైన తరువాత ఐటిశాఖ మంత్రిగా ఎన్నో పరిశ్రమలు రాష్ట్రానికి తీసుకువచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని కొనియాడారు.సిఎం కేసిఆర్ పది సంవత్సరాల పాలనలో అమలు చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాల విజయవంత అమలులో కెటిఆర్ పాత్ర ప్రధానమని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెరటుపల్లి మాజీ ఎంపిటిసి గొరి సత్తయ్య,మాజీ సర్పంచులు కర్నాటి అశోక్,ముత్తిరెడ్డి,గ్రామశాఖ అధ్యక్షుడు



బండారి చంద్రయ్య,పున్న కిశోర్,చిలుకూరి ఆంజనేయులు,కర్నాటి అబ్బయ్య,దోర్నాల అమరేందర్,భీమగోని యాదయ్య,మండలి కృష్ణ,తిరందాసు ఆనంద్,పున్న ఆనంద్,బొట్ట సుప్రీం,రాంబాబు,హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# వార్త కథనానికి స్పందించిన అధికారులు

## తేరట్‌పల్లి బ్రిడ్జి లోపాలు వెంటనే సరిచేసిన అధికారులు

*గట్టుప్పల్,24జూలై,ప్రభాతవార్త:*

గట్టుప్పల్ మండలం తేరట్‌పల్లి గ్రామశివారులో ఇటీవల నిర్మించిన కొత్త బ్రిడ్జిలో ఏర్పడ్డ పగుళ్లపై ప్రజల్లో ఆంధోళన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.ఈ విషయంపై ప్రభాతవార్తలో ప్రచురితమైన కథనానికి అధికారులు తక్షణమే స్పందించి వెంటనే మరమ్మత్తులు చేపట్టారు.ఆర్‌అండ్‌బి శాఖ అధికారులు బ్రిడ్జిని పరిశీలించి వెంటనే



నిర్మాణంలో తలెత్తిన లోపాలను గుర్తించి కాంట్రాక్టర్ ద్వారా తక్షణమే పగుళ్లను బాగా బిగించిన మరమ్మత్తులు చేపట్టారు.వర్షాకాలంలో ప్రమాదం చోటు చేసుకోకుండా ఈ చర్యలు తీసుకోవడంపట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో ఇటువంటి లోపాలు రాకుండా ఆర్ అండ్ బి


తేరట్ పల్లిలో కొత్తగా నిర్మించిన బ్రిడ్జికి పగుళ్లు- ప్రజల్లో ఆందోళన

అధికారులు పకడ్బందీగా నిఘా పెడతామని,నిర్మాణ నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు.అవసరమైతే మరిన్ని టెక్నికల్ పరీక్షలు నిర్వహించి పూర్తిస్థాయి నిర్మాణ భద్రతను నిర్ధారిస్తామని వెల్లడించారు.ప్రభాతవార్త వల్లే అధికారులు వెంటనే స్పందించారని, బాధ్యత గల పాత్రికేయులకు,స్పందించిన అధికారులకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.




## ఎరువుల దకాణాలు తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి



*చండూరు,24జూలై,ప్రభాతవార్త:*

మండలంలోగల ఎరువుల షాపులను మండల వ్యవసాయ అధికారి చంద్రిక గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.షాపుల యజమానులతో మాట్లాడుతూ ఎమ్మార్పి ధరలకే ఎరువులు విక్రయించాలని,స్టాక్‌బోర్డ్స్ అమర్చాలని,రైతులకు బిల్స్ ఇవ్వాలని సూచించారు. యూరియా అమ్మకాలు ఈపాస్ మెషీన్ ద్వారానే జరగాలన్నారు.ఫిజికల్‌స్టాక్,ఈపాస్ స్టాక్ ఒకే విదంగా ఉండాలని సూచించారు.అలాగే ఎరువుల సంబంధిత సమస్యలను టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ 18004251442కి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

## ఘనంగా కెటిఆర్ పుట్టినరోజు వేడుకలు



*చండూరు,24జూలై,ప్రభాతవార్త:*

చండూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ,మాజీ మత్రి కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు వేడుకలను చండూరు మండల,మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక చౌరస్తాలో కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న,మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్,మాజీ ఎంపిపి తోకల చంద్రకళ వెంకన్న,అధికార ప్రతినిధి బొడ్డు సతీష్‌గౌడ్,యువజన అధ్యక్షుడు ఉజ్జిని అనిల్‌రావు,మాజీ కౌన్సిలర్లు అన్నపర్తి శేఖర్,గుంటి వెంకటేశం,మాజీ మండలపార్టీ అధ్యక్షుడు పెద్దగోని వెంకన్న,గుండమల్ల శ్రీనివాస్,తేలుకుంట్ల చంద్రశేఖర్,తేలుకంట్ల జానయ్య,మాధగోని వెంకటేశం,జక్కలి రవీందర్,ఇరిగి రామకృష్ణ,చొప్పరి దశరథ,కంబాలపల్లి వెంకన్న,బోయపల్లి రమేష్,బోడ శ్రీకాంత్,ఈడుకోజు నాగరాజు,ఈరిగి రామన్న,చిలువేరు నరేష్,నెల్లూరు శీను,బేరి చంద్రయ్య,హరినాథరావు,పనస లింగస్వామి,పున్న సైదులు,రాపోలు జగదీష్,మహ్మద్ గౌస్,ఎండి అజీమ్,యాదగిరి,వీరమల్ల సామ్మఇ,దొంతగోని వెంకటేష్,గురిజ నాగరాజు, జోరిగల వెంకన్న,గణేష్, శ్రవణ్, వినోద్, అహ్మద్, భూతరాజు గిరి,లోకేష్,అంజనాచారి, ఉపేందర్‌రావు, పవన్‌సాయి, కురుపాటి లింగస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*చింతపల్లి,24జూలై,ప్రభాతవార్త:*

మండలంలో గత రెండు మూడు రోజులగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలోప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి ప్రజలకు సూచించారు. వ్యవసాయ పనులకు ఉపయోగించే మోటార్లు వర్షం కారణంగా కరెంట్‌షాక్ వచ్చే పరిస్థితి ఉంటుందని కాబట్టి రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చెట్లకింద, పాడైపోయిన భవనాల కింద,శిథిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరా దన్నారు. వాహనాలు వేగపరిమితితో నడపాలని,అతివేగంగా నడిపేటప్పుడు స్కిడ్ అయ్యి కిందపడే అవకాశాలు ఉంటాయన్నారు. ఆడపడుచులు తీగలపై బట్టలు ఆరేసేటప్పుడు జాగ్రత్తవహించాలని, రోడ్డుపక్కన ఉన్న కరెంటుస్తంభాలకు చిన్నపిల్లలు తాకకుండా తల్లిదండ్రులు జాగ్రత్తవహించాలని సూచించారు.ా వర్షంవచ్చేటప్పుడు ఎట్టి పరిస్దితుల్లో చెట్ల కింద ఉండరాదన్నారు.ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు,కాలువలు,నదులు,రిజర్వాయర్లు,చెరువులవద్దకు వెళ్లరాదన్నారు. మండలంలో కురుస్తున్న అకాల వర్షాలమూలంగా తగు జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ తెలిఆరు.ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇండ్లలోనుంచి బయటకు రాకూడదని,పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉంటుందని,అత్యవసర సమయాల్లో డయల్ 100కు ఫోన్‌చేసి అధికారులకు సమాచారం అందివ్వాలని తెలిపారు.పడిపోయిన విద్యుత్ స్తంభాలు,ఇళ్ల సమాచారాన్ని వెంటనే అప్రమత్తమై సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

## బీజేపీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**బీజేపీ ఎన్నికల మండల ప్రభారి నూకల వెంకట నారాయణ రెడ్డి**



**చిట్యాల రూరల్, జులై 24, ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలిపి లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు పని చేయాలని పార్టీ ఎన్నికల మండల ప్రభారి నూకల వెంకట నారాయణ రెడ్డి అన్నారు. గురువారం చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో మండల అధ్యక్షులు పీక వెంకన్న అధ్యక్షతన మండల స్థాయి స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాలలను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గ్రామాల్లో గడప గడపకు తీసుకెళ్లాలన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చిత్తశుద్ధి లేదన్నారు. నాయకులు, కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధం కావాలని, ప్రతి స్థానం నుండి పోటీ చేయాలని చెప్పారు. క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల కన్వీనర్ మైళ్ల నరసింహ, మండల మాజీ అధ్యక్షుడు పొట్లపల్లి నరసింహ, మండల ప్రధాన కార్యదర్శులు గరిషె నరేష్, పున్న విష్ణు, జిల్లా కమిటీ సభ్యుడు అనిల్, ఉపాధ్యక్షులు లింగస్వామి, కార్యదర్శి ఆకుల వెంకన్న, గడిగల కోటేష్, మండల మాజీ ప్రధాన కార్యదర్శి బొడిగె లక్ష్మయ్య గౌడ్, పాపని వాసుదేవ్, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పెద్దగోని అంజన్ కుమార్, సుభాష్, వెల్ది రాఘవ రెడ్డి, నర్రా గోపాల్ రెడ్డి, పొలిమేర నర్సింహా, బూత్ అధ్యక్షులు నరసింహ, ధనుంజయ, నరేష్, నీల నర్సింహా తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు

*చిట్యాల, జులై 24, ప్రభాతవార్త*



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను స్థానిక పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. సందర్భంగా మాజీ జెడ్పిటిసి శేపూరి రవీందర్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కూరెళ్ళ లింగస్వామి, కోనేటి ఎల్లయ్య, బొబ్బిల శివశంకర్ రెడ్డి, జిట్టా శేఖర్, ఆగు అశోక్, పోకల రాములు, జోగు శ్రీకాంత్ ఉన్నారు.

## ఉత్సాహంగా గోరింటాకు సంబరాలు

*చిట్యాల రూరల్, జులై 24, ప్రభాతవార్త :*



ఆషాడ మాసం ముగింపు సందర్భంగా చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ పాఠశాలలో గురువారం గోరింటాకు సంబరాలు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయినీలు, విద్యార్థినీలు గౌరీదేవి పూజతో పాటు గోరింటాకు చెట్టు, రోలుకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. సహజసిద్ధమైన గోరింటాకు ఆకులను తెంపి రోట్లో వేసి మెత్తగా నూరి పాటలు పాడుతూ ఒకరి చేతులకు మరొకరు విభిన్న ఆకృతులలో గోరింటాకును అలంకరించుకొని సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్ మాట్లాడుతూ గౌరీదేవికి ప్రీతిపాత్రమైన గోరింటాకును ఈ మాసంలో ఒక్కసారైనా పెట్టుకోవడం సనాతన ధర్మంలో ఆచారంగా వస్తుందన్నారు. గోరింటాకు చేతులు, కాళ్లకు అలంకరించుకుంటే అందంగా కనిపించడంతో పాటు ఆరోగ్యంగా ఉంటామని చెప్పారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల మధ్య అనుబంధం మరింత పెరుగుతుందని తెలిపారు. గోరింటాకు ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, ఈరమల్ల లూసిక, బెల్లంకొండ రాజేశ్వరి, సూరోజు హర్షిణి, మునుకుంట్ల వేణు, కోనేటి యాదగిరి, ఆయా పొలిమేర మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి నుండి శ్రావణమాసం ప్రత్యేక పూజలు

*చిట్యాల, జులై 24, ప్రభాతవార్త*

కనకదుర్గ దేవాలయంలో నేటి నుండి శ్రావణమాసం పూజలు ప్రారంభమవుతాయని దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ తెలిపారు. ఉదయం 6:45 లకు అమ్మవారికి అభిషేకం, ఎనిమిది గంటలకు అమ్మవారికి ఒడిబియ్యం, గో పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా శాకంబరీ అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారని ఆయన తెలిపారు. తొలి రోజు కార్యక్రమానికి ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరు అవుతున్నారని తెలిపారు.

## పాఠశాల కాంప్లెక్స్ స్థాయి సమావేశాలు

*ప్రభాతవార్త కేతేపల్లి జూలై 24*



కేతేపల్లి మండలంలో 247. 2025 న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేతేపల్లి నందు వై నర్సిరెడ్డి అధ్యక్షతన ఎంఈఓ కేతపల్లి ఎం రాజేంద్ర ప్రసాద్ సమక్షంలో పాఠశాల కాంప్లెక్స్ ఈ విద్యా సంవత్సరం సమావేశం జరిగింది, ఈ సమావేశంలో 50 శాతం మండలం యందు పనిచేస్తే మిగిలిన ఉపాధ్యాయులకు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల చెరుకుపల్లి యందు జరుగును, ఈ సమావేశంలోని ముఖ్య ఎజెండా ఒకటి గ్రంథాలయ వినరావృత్తరణ విద్యార్థులు పదం పెంపొందించుట, విద్యార్థులు సరళంగా చదవడం రాయడం గణిత భావనలపై పట్టు సాధించుట, మొదటి తరగతి విద్యార్థులకు పాఠశాల ప్రవేశం నందు జరగవలసిన కార్యక్రమాలు స్కూల్ ప్రిపరేషన్ మోడల్ నందు పొందుపరిచిన విధంగా అమలు చేయుట, ప్రతి విద్యా సంవత్సరంలో ఈ సమావేశనకు 6/7 జరుగును ప్రతి సమావేశంలో విద్యార్థులకు ప్రమాణాలు పెంచుటకు చేయవలసిన కార్యక్రమాలపై చర్చించబడును, ఈ కార్యక్రమంలో కే లోకేష్ ఎస్జీటీలు, కే సరిత ఎస్జిటీలు, ఆర్పీలు, ఉపాధ్యాయులు టీచర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## నకిరేకల్‌లో వృద్ధునికి కృత్రిమ కాలు అందజేత

**డిస్టిక్ గవర్నర్ పిఎంజెఎఫ్ లయన్ మదన్మోహన్ రేపాల చేతుల మీదుగా సేవా కార్యక్రమం**



**ప్రభాతవార్త నకిరేకల్ జులై 24** లైన్స్ క్లబ్ నకిరేకల సెంటినియల్ ఆధ్వర్యంలో మరోసారి మానవతా విలువలు ప్రతిఫలించాయి. ఎరసాని గూడెం గ్రామానికి చెందిన బండారు బిక్షం వృద్ధునికి కాలులేక పోవడంతో అతని కోసం ప్రత్యేకంగా రూపొందించిన, లైన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ ట్రస్ట్. లైన్ కిషోర్ చప్రియా.)ఆర్టిఫిషియల్ లెగ్‌ను బియ్యం, నూనె, నిత్యవసర సరుకులు, నకిరేకల్ వృద్ధాశ్రమంలో అందజేశారు. ఈ సేవా కార్యక్రమం ఫాస్ట్ జోన్ చైర్మన్ అశోక్ రావిరాల ఆధ్వర్యంలో నిర్వహించబడింది హైదరాబాద్ నుండి వచ్చిన నూతన గవర్నర్ మదన్మోహన్ రేపాల గారి చేతుల మీదుగా బాధితునికి ఆ కృత్రిమ కాలు అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా గవర్నర్ మదన్మోహన్ రేపాల మాట్లాడుతూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి మార్గదర్శిగా నిలుస్తాయి. ఒకరికి భౌతికంగా సహాయం చేయడం అనేది మనుషుల మధ్య మానవత్వాన్ని బలపరిచే పనిఅని పేర్కొన్నారు, డిస్టిక్ లైన్ లీడర్స్ పి ఎం జెఎఫ్ లయన్ కేవి ప్రసాద్, ఎం ఎఫ్ జె లయన్ గుంటుపల్లి అశోక్ రెడ్డి, ఆర్ సి జెడ్ సి లు. అధ్యక్షుడులయన్ ప్రేమ్ ప్రేమ్ నాథ్ రెడ్డి, కందాల, ఎంజేఫ్ లయన్ రజినీకాంత్ రెడ్డి యానాల లయన్ వెంకట్ రెడ్డి కందాల, లైన్ చంద్రశేఖర్ శెట్టి, లయన్ యానాల రాంరెడ్డి, లయన్ బూత్కూరి వెంకట్ రెడ్డి, లయన్ ఒంటెపాక సోమేశ్. ఇతర క్లబ్ సభ్యులు, స్థానికులు, వృద్ధాశ్రమ నిర్వాహకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గ్రామంలో సాధారణ కూలీ నుండి ప్రధాని వరకు బీసీ లందరికీ సమాన న్యాయం దక్కాలి

**రాచకొండ రమేష్ గౌడ్..!!**



**ప్రభాతవార్త కేతేపల్లి జూలై 24** ఈ డబ్ల్యూ ఎస్ కి కేంద్రం200!! న్యాయం చేసింది, మరి బీసీల కోసం 100!! అయినా న్యాయం చేస్తే బాగుంటుంది దేశంలోని పౌరులందరికీ అన్ని వర్గాలకు సరైన ప్రాధాన్యత కల్పించాలన్న ఉద్దేశం నేటికీ సరిగా నెరవేరట్లేదు. దామాషా ప్రకారం బీసీలకు కేంద్రంలో సరైన న్యాయం జరగట్లేదు. తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన 42 శాతం బీసీ బిల్లు కేంద్ర ప్రభుత్వం కూడా విద్యా, ఉద్యోగ, రాజకీయ అన్ని రంగాలలో బీసీలకు సరైన న్యాయం చేకూర్చేలా పార్లమెంటులో బీసీ చట్టం తెచ్చేదాకా దేశ బీసీ ఎంపీలు అంతా వర్షాకాల సమావేశంలో కృషి చేయాలి. మాకు సరైన నిష్పత్తిలో తీది లకు న్యాయంగా రిజర్వేషన్లు కల్పించకుంటే దేశ స్థాయిలో పోరాటం అనేది ఉధృతం చేస్తాం. బీసీ ప్రధాని నమూనా చూపించి నంత మాత్రాన బీసీల అందరికీ న్యాయం జరిగినట్లు కాదు, గ్రామస్థాయిలో విద్యార్థి దశ నుండి న్యాయం తీది ల అందరికీ దక్కాలి యూత్ కాంగ్రెస్ రాచకొండ రమేష్ గౌడ్ అన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**కట్టంగూర్, జూలై 24 ప్రభాతవార్త,** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా గురువారం కట్టంగూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్య క్రమంలో మండల మాజీ అధ్యక్షులు ఊట్కూరు ఏడుకొండలు, పార్టీ సీనియర్ నాయకులు గుండాల మల్లేష్ గౌడ్, పాదూరి శశిపాల్ రెడ్డి, చిట్యాల రాజిరెడ్డి, ఊట్కూరి నాగయ్య, చింత నాగార్జున, గద్దపాటి యాదగిరి, ఆగమయ్య, చిట్టిమల్ల నర్సిహ్మ, చింత ధనరాజ్, తండు సోమయ్య గౌడ్, బాలు, గిరి ,మధు, శ్రవణ్ ఉన్నారు.


## వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్

**ప్రభాతవార్త నకరేకల్ జూలై 24** నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో గల ప్రభుత్వ జూనియర్ కాలేజీ డిగ్రీ కాలేజీ ఆవరణలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా నకిరేకల్ ఈనాడు పత్రిక వారు, ప్రభుత్వ డిగ్రీజూనియర్ కాలేజీ వారు నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు యాసారపు లక్ష్మీ వెంకన్న, బానోతు వెంకన్న, పోతులసునిత రవీంధర్, చౌగోని రాములమ్మ సైదులు, గారు, చౌగోనిఅఖిల లక్ష్మణ్కందాల బిక్షం రెడ్డి, రాచకొండ సునిల్ గారు, మట్టిపల్లి కవిత వీరేందర్, వంటేపాక శ్రీకాంత్ మున్సిపల్ ఏఈ గౌతం రాజు ప్రిన్సిపల్స్, లెక్చరర్స్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది.



# ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల ద్వారా సాధారణ ప్రసవాలను పెంచాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**శాలి గౌరారం ప్రభాతవార్త జులై 24** గురువారం ఆమె శాలిగౌరారం మండల కేంద్రంలో వివిధ ప్రభుత్వ సంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్యులు, సిబ్బందితో మాట్లాడారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ద్వారా అందిస్తున్న సేవల పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. పీహెచ్ సి ల లో ప్రసవాల సంఖ్య పెంచాలని, ముఖ్యంగా సాధారణ ప్రసవాలు నిర్వహించాలని, వర్షాలు వస్తున్నందున సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా 70!! లోపు గ్రౌండింగ్ ఉన్న చోట వేగవంతం చేసి 3 రోజుల్లో పురోగతి తీసుకువచ్చేలా చూడాలని ఆదేశించారు. మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేసి గోదాంలో ఉన్న స్టాకును, విక్రయాలను రిజిస్టర్లను, బిల్లులు, రసీదులు పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, వనమహోత్సవం తదితర అంశాలపై సమీక్షించారు. ఆ తర్వాత కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. తరగతి గదులు, టాయిలెట్ల మరమ్మతుకు అంచనాలను పంపించాలని ఆదేశించారు. అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయంలో విద్యుత్ మరమ్మతులకు గాను అవసరమైన నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. నల్గొండ ఆర్డిఓ వై అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, స్థానిక అధికారులు, తదితరులు ఉన్నారు.

# జూలై 28న జిల్లా కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయండి

### ఆగస్టు 6న ఛలో హైదరాబాద్ విద్యాశాఖ కార్యాలయం ఎదుట మహా ధర్నా



**నల్గొండ రూరల్ జూలై 24, ప్రభాతవార్త:** తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల పెండింగు బిల్లులు, వేతనాల కొరకు ఈనెల 28వ తేదీ జరిగే కలెక్టరేట్ ధర్నాని జయప్రదం చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ సిఐటియు జిల్లా నాయకులు అద్దంకి నరసింహ లు కార్మికులకు పిలుపునిచ్చారు.గురువారం నల్లగొండ పట్టణంలో పానగల్లు ఉన్నత పాఠశాలలో కార్మికులను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు సకాలంలో బిల్లులు, వేతనాలు రాక ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టలేక, కుటుంబాలు గడపలేక కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే చెల్లించాలని అన్నారు.మధ్యాహ్న భోజన పథకం బిల్లులు, వేతనాలను ఈ కేబేర్ నుండి మినహాయించాలని, గ్రీన్ ఛానల్ ద్వారా బిల్లులు, వేతనాలు చెల్లించాలని, వంటకు అవసరమైన గ్యాస్ ను పూర్తిగా ప్రభుత్వమే ఉచితంగా ప్రతి పాఠశాలకు అందించాలని, కొత్త మెను కి అదనంగా బడ్జెట్ కేటాయించాలని, ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా కార్మికులకు పదివేల రూపాయల వేతనం అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ జూలై 28న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించనున్నామని, అదేవిధంగా ఆగస్టు 6న చలో హైదరాబాద్, విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట జరిగే మహా ధర్నాకు జిల్లా నుండీ మధ్యాహ్న భోజన కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి అనురాధ, దండ పుష్పలత, వేముల ఇందిర, సుక్క సైదమ్మ, ఎల్లమ్మ ఇతరులు పాల్గొనినారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

<u>*నల్లగొండ, ప్రభాతవార్త, జూలై 24 :*</u>



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినోత్సవ సందర్భంగా నల్గొండ జిల్లా కార్యాలయంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన నల్గొండ జడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డితో కలిసి, కంచర్ల కేక్ కట్ చేసి ముఖ్య నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు పార్టీ ప్రతినిధులు ముఖ్య కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీని విజయ పదంలో నడిపించే విధంగా భగవంతుడు ఆయురారోగ్య ఐశ్వర్యాలు కలిగించాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ నల్లగొండ నియోజకవర్గ ప్రజల పక్షాన,నాయకుల పక్షాన, కార్యకర్తలు అభిమానుల పక్షాన, శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ పాలన లో సస్య శ్యామలమైన తెలంగాణ రాష్ట్రాన్ని నేడు కాంగ్రెస్ పాలకులు అధోగతి పాలు చేస్తున్నారని, మళ్లీ కెసిఆర్, కేటీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. రాష్ట్ర కార్పోరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, నల్గొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టె మల్లికార్జున రెడ్డి, మాజీ ఆర్ఓ మాలే శరణ్య రెడ్డి, రాష్ట్ర పార్టీ కార్యదర్శి నిరంజన్ వలి, నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, తిప్పర్తి, కనగల్ నల్లగొండ,మండల పార్టీ అధ్యక్షులు, పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, అయితగోని యాదయ్య, దేప వెంకట్ రెడ్డి.. సింగిల్ విండో చైర్మన్లు.. వంగాల సహదేవరెడ్డి దోటి శ్రీనివాస్, నాయకులు బక్క పిచ్చయ్య, కరీం పాషా, నార బోయిన బిక్షం, మైనం శ్రీనివాస్, కొండూరు సత్యనారాయణ, తుమ్మల లింగస్వామి, బొజ్జ వెంకన్న, రావుల శ్రీనివాస్ రెడ్డి, మారగోని గణేష్, గుండ్రెడ్డి యుగంధర్ రెడ్డి, రంజిత్, వనపర్తి జ్యోతి, కొండ్ర స్వరూప, కంచర్ల విజయ రెడ్డి, కందుల లక్ష్మయ్య, సుంకి రెడ్డి వెంకట్ రెడ్డి, బడుపుల శంకర్, వనపర్తి నాగేశ్వర రావు, ఊట్కూరు సందీప్ రెడ్డి, పేర్ల అశోక్, దొడ్డి రమేష్, పెరిక యాదయ్య, అన్వర్ పాషా, షరీఫ్ కంకణాల వెంకటరెడ్డి వీరమల్ల భాస్కర్ కొండూరు ప్రవీణ్, లతోపాటు పెద్ద ఎత్తున నాయకులు మాజీ ప్రజా ప్రతి నిధులు, పార్టీ ప్రతినిధులు ముఖ్య కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త జులై 25:** మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పిడిగం నాగయ్య ముదిరాజ్ మాట్లాడుతూ జనం మెచ్చిన నాయకుడు ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తూ పేదల హక్కుల కొరకు ప్రజా పోరాటాలు చేస్తూ జనహితమే తనహిత మని పనిచేసే ప్రజా నాయకుడు కేటీఆర్ అని తెలంగాణ రాష్ట్రమే కాకుండా యావత్ భారతావని కి భవిష్యత్తు తరాల నాయకుడు కేటీఆర్ ఆయన సేవలు రాష్ట్ర అభివృద్ధికే కాదు దేశ అభివృద్ధికి అవసరమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి పిఎసిఎస్ వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాస్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కేతావత్ బిక్ష నాయక్ మండల వైస్ ప్రెసిడెంట్ చవ్వా నాసర్ రెడ్డి మండల బీసీ సెల్అధ్యక్షుడు మేకపోతుల కార్తీక్ సీనియర్ నాయకులు శాగం కోటిరెడ్డి మాజీ సర్పంచ్ సలహాదారులు వీరబోయిన మల్లికార్జున్ రమావత్ బానూ రాథోడ్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలేపల్లి సత్యం మాజీ ఉప సర్పంచ్ లింగాల మొగులయ్య కోమల బుచ్చిబాబు నర్సింగ్ వెంకటేశం జూపల్లి గోపి పాతనబోయిన వనమాలు వల్లపు ఎల్లయ్య అనుముల జీవన్ దండెం శ్రీను చెన్నెబోయిన లక్ష్మయ్య జటావత్ ఆకాష్ బిచ్చు నాయక్ అనుములకాశయ్య కోనేటి శ్రీను తదితరులు పాల్గొన్నారు






# నిర్దేశించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలి

<u>*నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త జూలై 24 :*</u>



వనమహోత్సవం కింద ఆగస్టు 15 నాటికి ఆయా శాఖలు నిర్దేశించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ అన్నారు. గురువారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీడీవోలతో వివిధ అంశాలపై వీక్షించారు.వనమహోత్సవం కింద గుంతలు తవ్వడం, మొక్కలు నాటడం,ఆగస్టు 15 లోపు పూర్తి చేయాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరం చేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సబ్ ఇన్స్పెక్టర్ల సహకారంతో సమస్యాత్మక అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలన్నారు. సమీక్ష సమావేశానికి గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, డిఆర్డిఓ పిడి శేఖర్ రెడ్డి ,డిపిఓ వెంకయ్య, జిల్లా పంచాయతీరాజ్ ఈ ఈ ,జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ శ్రీనివాసరావు ఇతర అధికారులు , తదితరులు హాజరయ్యారు.

# ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

### వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్‌కుమార్



**కట్టంగూర్, జూలై 24, ప్రభాతవార్త** ,ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నల్లగొండ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ కుమార్ దుకాణదారులను హెచ్చరించారు. గురువారం కట్టంగూర్ మండల కేంద్రంలోని అధీకృత ఎరువుల దుకాణాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రసీదు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి పీఓఎస్ మిషన్ ఆన్‌లైన్ వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఆర్పీ ధరలకే ఎరువులు విక్రయిండంతో పాటు పీఓఎస్ మిషన్ ద్వారా మాత్రమే విక్రయాలను చేపట్టాలని సూచించారు. ఎరువులు కొనుగోలు చేసిన సమయంలో రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాలన్నారు. ప్రతి దుకాణంలో స్టాక్ వివరాలు, ధరల పట్టికను బోర్డులో పొందుపర్చాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వ్యవసాయ అధికారులు, దుకాణదారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం సబ్సిడీపై నాణ్యమైన ఎరువులను అందిస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయ శాఖ అధికారి గిరి ప్రసాద్, ఏఈఓలు, దుకాణదారులు పాల్గొన్నారు.

# ఎస్సీ డీడీ బాలికల హాస్టల్‌కు 300 బెడ్ షీట్‌ల బహుకరణ

**నల్లగొండ, ప్రభాతవార్త, జులై24 :** విద్యార్థుల జీవన పరిస్థితులను మెరుగు పరచడానికి సానుకూల వాతావరణాన్ని సృష్టించడానికి కొనసాగుతున్న ప్రయత్నాలలో భాగంగా, కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్, ప్రభావవంతమైన సేవా కార్యక్రమాలకు ప్రసిద్ధి చెందిన ఒక ప్రఖ్యాత ఎన్జీవో సంస్థ నల్గొండ పట్టణంలోని ప్రభుత్వ ఎస్సీ డీడీ కాలేజ్ హాస్టల్ ఫర్ గర్ల్స్ ఏ, బి బ్లాక్‌లకు 300 బెడ్ షీట్‌లను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సీఈఓ ఎంవి గోన రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధిపై తమ నిబద్ధతను నొక్కిచెప్పారు మరియు భవిష్యత్తులో హాస్టళ్లు విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు ప్రాథమిక సౌకర్యాల కోసం నిరంతర సహకార అందిస్తామని హామీ ఇచ్చారు.హాస్టల్ అధికారులు విద్యార్థులు కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్‌కు సకాలంలో ఆలోచనాత్మకమైన విరాళానికి కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్రం, ఐటి రంగాన్ని అభివృద్ధి చేసిన కెటిఆర్

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 24 (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధితోపాటు ఐటి రంగంలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి దేశంలో హైద్రాబాద్ గొప్ప పేరు తెచ్చిన వ్యక్తి మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కి ంగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అని బిఆర్ఎస్‌పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని అమరవీరుల స్థూ పం వద్ద గురువారం కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా మాజీ జడ్పీటిసి డాక్టర్ కొప్పుల సైదిరెడ్డి,పట్టణ ప్రధానకార్యదర్శి బెల్లంకొండ అమర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి పంచిపెట్టి కెటిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి లాంగ్‌లీవ్ కెటిఆర్ అంటూ నాయకులతో కలిసి నినాదాలు చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసి తెలంగాణకు ప్రపంచ గుర్తింపు తెచ్చిన వ్యక్తిగా కెటిఆర్ ఘనత సాధించారని అన్నారు. ఐటి హబ్‌లతోపాటు విదేశీ కంపెనీలను హైద్రాబాద్‌తోపాటు తెలంగాణలో ఇతర ప్రాంతాలలో ఏర్పాటుతో ఎంతోమంది యువతకు ఆయన ఉపాధి



అవకాశాలు కల్పించారన్నారు. అధికారం ఉన్నా లేకున్నా ప్రపంచ దేశాల ఇన్వర్మేషన్ టె క్నాలజీ సదస్సులకు హాజరవుతూ రాష్ట్ర అభివృద్ధికి పెట్టుబడులు వచ్చే విధంగా కృషి చేస్తున్నారని అన్నారు. హుజూర్‌నగర్ ప్రాంతంలో కల్తీ లిక్కర్ త యారీ కేంద్రంగా, అలాగే మట్టి, ఇసుక మాఫియాల దౌర్జన్యాల కేంద్రంగా మారడం వెనుక మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అనుచరుల హస్తం ఉందని ఈ విషయంలో మంత్రి స్పందించి వారిపై చర్యలు చేపట్టాలని కోరారు. అధికార పార్టీ నేతల ఒత్తిళ్లతో తమ పార్టీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్న పోలీసులు న్యాయంగా చట్టాన్ని అమలు చేయాలని లేకుంటే తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత అలాంటి అధికారులపై చర్యలుంటాయని మ ర్చిపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి కొప్పుల సైదిరెడ్డి,సీనియర్ నాయకులు కెవిఎన్.రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు,నాయకులు అబ్దుల్ నబీ,వచ్చిపాల ఉపేందర్,వీరబాబు,- ఏదేశ్వరరావు, కీతా జయమ్మ ధనమూ ర్తి,షేక్ అలీ,రమ్య నాగరాజు,చీకూరి రాజారావు, హుస్సేన్‌మియా,వీరమళ్ల సుందరయ్య,తోట భిక్షం,నాగరాజు,సారెడ్డి భాస్కర్‌రెడ్డి, జానీపాషా,మట్టారెడ్డి,బా ల సైదులు, వెంగళరావు, కీతా కృష్ణమోహన్, ముజీబ్, దావీద్,ఇస్మాయిల్,సాముల లింగారెడ్డి,పెండెం లక్ష్మినర్సు,అల్వాల నరేష్,షేక్ రహీమా,పారేపల్లి నర్సి ంహారావు,మాద్గుల పరశురాం,కామిశెట్టి వెంకటేశ్వర్లు, పాయల శ్రీను,సైదులు, బ్రహ్మారెడ్డి,నాగిరెడ్డి,కొరివి వీరయ్య,చంద్రగిరి రాము,నెమ్మోజు చంటి,దొంత గాని భాస్కర్,గొట్టె గోపాల్,బాల సైదా,గోపి,రవీందర్,తోట నర్సింహారావు,రత్నశ్రీ,నాగమణి,మంగమ్మ,పద్మ, త్రివేణి,భవాని తదితరఅనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య: ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

మోటకొండూర్ జూలై 24 (ప్రభాత వార్త)

ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మహాలక్ష్మి  ఫంక్షన్ హాల్ లో తీన్మార్ మల్లన్న ప్రథమ పుత్రిక చింతపండు సక్సాల్ పటేల్ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా షూ పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణతో కలిసి ఆయన బాట షూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై భరోసా కల్పించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు ఉంటాయ న్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్



పాఠశాలల్లోనే కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని 17 గ్రామాలలో ప్రాథమిక, జిల్లా పరిషత్, ఉన్నత పాఠశాలలు, యు పి ఎస్ పాఠశాల లతో సహా 1124 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి కో ఆర్డినేషన్ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్ జిల్లా విద్యా శాఖ అధికారి సత్యనారాయణ, మండల విద్యాధికారి రఘురామ్ రెడ్డి, ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్, ప్రధానోపా ధ్యాయులు ఎం డి గఫార్, బాలగంగాధర్ రెడ్డి జూనియర్ కాలేజీ లెక్చరర్ గాజుల రమేష్, టీసీ జేఏసీ నాయకులు తిరుమని నాగరాజు, కొక్కలకొండ మనోజ్, ఉపాధ్యాయులు నాతి మల్లేశం, విశ్వరూపం , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# వాన కురిసే.. రైతు మది మురిసే



హుజూర్‌నగర్ రూరల్, (ప్రభాతవార్త):

ఉత్తర బంగాళాఖాతం మధ్య ప్రాంతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో హుజూర్‌నగర్ మండలంలోని పంట పొలాల్లో భారీగా నీరు చేరడంతో రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో కొద్దిరోజులుగా వాన కోసం ఎదురుచూసిన వారికి ఊరట లభించింది. దీంతో మండలంలోని అన్ని గ్రామాల్లోని రైతులు వరి సాగుకు సమాయత్తం అయ్యారు. నార్లు పోసి నాట్లు వేయడానికి దుక్కులు దున్ని దమ్ము లు చేసేపనిలో బిజీ బిజీగా ఉన్నారు. గత కొద్ది రోజులుగా ఎండలు దంచి కొట్టినా మూడు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో రైతులకు ఊరటనిచ్చింది. వర్షాల వల్ల వ్యవసాయ బోర్లలో భూగర్భ జలాలు పెరగనున్నాయి . నందికొండ కాలవ నీరు మరో రెండు వారాలు పాటు రాకున్న బోర్లతో వ్యవసాయం చేయడానికి అవకాశం ఉంటుంది . వరుణుడు పై భారం వేసి రైతులు నాట్ల పనులు మొదలు పెట్టారు . హుజూర్ నగర్ మండలంలో సుమారు 9879 హెక్టార్లు (24 వేల 699 ఎకరాల్లో) వరి సాగుచేయనున్నట్లు వ్యవసాయ అధికారులు అంచనావేస్తున్నారు .వర్షాభావ పరిస్థితులు అనుకూలంగా ఉన్న నేపథ్యంలో నందికొండ ఎడమ కాలవ నీరు ఇంకా కాలవల్లోకి చేరకున్నా వర్షాలు పడటం వల్ల భూమిలో పదును పెరిగే అవకాశం ఉండటంతో రైతులు నాట్లు వేయడానికి సమాయత్తం అవుతున్నారు.

# పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

హుజూర్‌నగర్ రూరల్ (ప్రభాతవార్త):

గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ బి శ్రీనివాసరావు కోరారు.గురువారం మండలంలోని వేపలసింగారం లో శ్రీసత్యసాయి సేవా సమితి ట్రస్ట్ సహకారం తో పశు వైద్య,సూర్యాపేట పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా పశు వైద్య శిబిరం ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు సీజనల్ గా వచ్చే వ్యాధులవిషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు.సీజనల్ వ్యాధులు, అంటువ్యాధులు, ఇతర వ్యాధుల బారి నుంచి పశువులను కాపాడుకోవాలని సూచించారు.

పశువుల యజమానులు ఉచిత పశువైద్య శిబిరాలకు పశువులను తీసుకువచ్చి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఈ శిబిరంలో ఎదకు రాని 42 పశువులకు, చూడు నిలవని 28 పశువులకు,8 అనారోగ్య పశువులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ కొనతం శ్రీనివాసరెడ్డి, చిలుకూరు మండల పశువైద్యాధికారి డాక్టర్ వీరారెడ్డి,డాక్టర్ రూప్ కుమార్, పశు వైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

గరిడేపల్లి, జూలై 24, (ప్రభాతవార్త :

మండల కేంద్రమైన గరిడేపల్లి లో గురువారం రాష్ట్ర మాజీ మంత్రి బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను మండల బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేటీఆర్ నిరంతరం శ్రమించారని తెలిపారు. రాష్ట్రంలో ఐటీ రంగం అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని అన్నారు. పార్టీ కార్యకర్తకు ఎటువంటి ఆపద వచ్చిన వెంటనే స్పందించి ఆదుకునే నాయకుడని తెలిపారు. కార్యక్రమంలో హుజూర్నగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు మా శెట్టి శ్రీహరి, మండల అధికార ప్రతినిధి రామ్ సైదులు, నాయకులు కడియం స్వప్న, మేకల శోభన్ బాబు, కడియం నలిని వెంకటరెడ్డి, బొలిశెట్టి సుధీర్, గాలి రామకృష్ణ, కుసుమ శ్రీనివాస్ రెడ్డి, మన్సూర్ అలీ, మీసాల వెంకన్న, మండవ నాగేశ్వరరావు, బెక్కం విజయ్, నల్లపాటి భాస్కర్, భూనోత్ వెంకటేశ్వర్లు, పెండెం వీరయ్య గౌడ్, హేమ్లా నాయక్, రేపూరి వీరస్వామి, ప్రధాని సైదులు, నారాయణ, మామిడి వెంకటేశ్వర్లు, మేకల వెంకటేశ్వర్లు, పెండెం వీరస్వామి, ముంగి అచ్చయ్య, పిల్లి అంజయ్య, కాసుగు నగేష్, భోగాల నిరంజన్ రెడ్డి, ఎస్ కె రాజమోహి, వినోద్, శ్రీను, ఎస్.కె గులాం తోపాటు పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 26న రిజర్వేషన్ డే ను ఘనంగా నిర్వహించాలి

గరిడేపల్లి, జూలై 24, (ప్రభాతవార్త

:ఈనెల 26వ తేదీన మానస్తంభం స్థాపన దినోత్సవం తో పాటు రిజర్వేషన్ డే ఘనంగా నిర్వహించుకోవాలని సమాజ్ వాది పార్టీ రాష్ట్ర కార్యదర్శి నందిపాటి ప్రభాకర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన గరిడేపల్లి లో గురువారం నిర్వహించిన హుజూర్నగర్ నియోజకవర్గం స్థాయి సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమాజ్ వాది పార్టీ జాతీయ అధ్యక్షులు అఖిలేష్ యాదవ్ పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాజ్యాంగానికి బీజం పడకముందే మహారాష్ట్రలో సాహు మహారాజ్ అంటరానితనాన్ని, కుల వివక్ష నిర్మూలన కోసం, బడుగు, బలహీన, వెనుకబడిన తరగతులకు వారికి వారి సంస్థానంలో 50 శాతం రిజర్వేషన్ కల్పించారని ఆయన తెలిపారు. ఈ రిజర్వేషన్ చట్టాన్ని 1902 వ సంవత్సరం జులై 26వ తేదీన అమలుపరిచారని తెలిపారు. దీంతో ఈనెల 26న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రిజర్వేషన్ డే ను ఘనంగా జరుపుకోవాలని రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ సింహాద్రి ఆదేశించారని తెలిపారు. హుజూర్నగర్ నియోజకవర్గంలో రిజర్వేషన్ డే ను ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హుజూర్నగర్ నియోజకవర్గ బాధ్యులు రవికుమార్, మద్దిపాటి సత్యం, సంపత్, నాగయ్య, రత్నం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు

గరిడేపల్లి, జూలై 24, (ప్రభాతవార్త :



మండల పరిధిలోని వెలిదండా గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ పుట్టినరోజు వేడుకలను గురు వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం లో భాగంగా గ్రామాల్లోని మూడు అంగన్వాడీ కేంద్రాలలో కుర్చీలు, సీలింగ్ ఫ్యాన్లు, విద్యార్థులకు పలకలు, నోటు పుస్తకాలు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మాజీ మంత్రి కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గడ్డం అనిల్ కుమార్, చనగాని రామ్మోహన్, గుంటి వెంకటేశ్వర్లు, కందుల జానయ్య, కామల్ల రవి, గుంటి శోభన్ బాబు, గండు నరేష్, గండమల్ల ప్రసాద్, గండమల్ల వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వారంలో పారిశుధ్యం పై దృష్టి పెట్టాలి

గరిడేపల్లి, జూలై 24, (ప్రభాతవార్త

: మండలంలోని సర్వారం గ్రామంలో అధికారులు పారిశుధ్యం పై దృష్టి పెట్టాలని గ్రామస్తులు కోరారు. గురువారం పలు సమస్యలను పంచాయతీ కార్యదర్శి నాగరాజు దృష్టికి గ్రామస్తులు తీసుకొచ్చారు. వర్షాకాలం సీజన్ దృష్టి లో పెట్టుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వారు కోరారు. గ్రామంలో మురుగు కాలువలు, దోమల వ్యాప్తి, చెత్తాచెదారం, వీధి దీపాలు లాంటి అనేక సమస్యలు ఉన్నాయని గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో ఉన్న ఈ సమస్యలను పరిష్కరించడం కోసం మండల జిల్లా అధికార దృష్టికి తీసుకువెళ్లాలని వారు కోరారు. గ్రామంలో మురుగు నీరు తొలగించడం, దోమల వ్యాప్తి చెందకుండా ఒక నివారణ, చెత్త బండిని ఏర్పాటు చేయాలని, వీధి దీపాలను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సర్వారం గ్రామస్తులు చింతకాయల నాగేశ్వరరావు, కొమ్మరాజు భాస్కర్, జయమ్మ, చంద్రకళ, పున్నమ్మ, కోటయ్య, వీరబాబు, రమేష్, బాల సైదులు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్షన్ ద్వారా ఓటింగ్ విధానం పై అవగాహన

మిర్యాలగూడ. జులై 24 ప్రభాతవార్త:

విద్యార్థుల్లో ఎన్నికల నిర్వహణ, ఓటు వినియోగం తదితర పలు విషయాలపై అవగాహన కల్పించేందుకు బుధవారం మిర్యాలగూడ మండలంలోని తుంగపాడు ఆదర్శ పాఠశాలలో మాక్ ఎన్నికలు నిర్వహించారు. పాఠశాల కళాశాల హెడ్ బాయ్, హెడ్ గర్ల్ ఎన్ని క కొరకు నిర్వహించిన మాక్ పోలింగ్ లో విద్యార్థిని విద్యార్థులు చురుకుగా పాల్గొని తమ ఓటు హక్కు వినియోగించుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ రంజిత తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రిసైడింగ్ అధికారి, సహాయ ప్రిసైడింగ్ అధికారి, పోలింగ్ అధికారులు సిబ్బంది పోలింగ్ ఏజెంట్ల విధుల నిర్వహణ పట్ల ఈ మాక్ ఎన్నికల ద్వారా పూర్తి అవగాహన కల్పించినట్లు తెలిపారు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్న మాక్ పోలింగ్ ద్వారా విద్యార్థుల్లో ఓటు వేయడం, కౌంటింగ్ నిర్వహించడం, ఫలితాల అనంతరం విజేతల ప్రకటన తదితర కార్యక్రమాలపై విద్యార్థులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. దీంతో విద్యార్థి దశలోనే ఓటు యొక్క ప్రాధాన్యతను తెలుసుకోవడంతో పాటు ప్రజాస్వామ్యంలో ప్రజా ప్రభుత్వం



ఏర్పడేందుకు నిజాయితీ గల ప్రజా పాలకులను ఓటు ద్వారా ఎన్నుకోవచ్చు నేది అవగతమైందన్నారు. ఈ ఎన్నికల్లో కళాశాల హెడ్ బాయ్ గా ఎస్. సాయి వెంకటరమణ, హెడ్ గర్ల్ గా డి.అఖిల , పాఠశాల హెడ్ బాయ్ గా బి. నిరంజన్, హెడ్ గర్ల్ గా ఏ. మైత్రి లు విజయం సాధించినట్లు తెలిపారు. ఈ ఎన్నికలకు ఉపాధ్యాయులు కె.కోటి యాదవ్, నగర రవి, లీలాదేవి, రవీంద్రలు ఎన్నికల పర్యవేక్షకులుగా వ్యవహరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, విద్యాసాగర్, షమీం, వెంకటాచారి, నాగేందర్ రెడ్డి, జగన్, సైదులు, గోపి,సావిత్రి, రేపూరి కొండల్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అభ్యసన సామర్థ్యాలను పెంపొందించుకోవాలి

త్రిపురారం. ప్రభాతవార్త:

ప్రాథమిక దశలోనే విద్యార్థుల్లో అభ్యసన, పఠనాభివృద్ధి సామర్థ్యాలను పెంపొందించుకోవాలని మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్ అన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన కాంప్లెక్స్ సమావేశంలో విద్యార్థుల నమోదు అభ్యసన అభివృద్ధి గురించి కాంప్లెక్స్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాప్రవే శ్ గురించి వివరిస్తూ ఎఫ్ ఎల్ ఎన్ లో భాగంగా ఒకటవ తరగతి విద్యార్థులకు 90 రోజులపాటు విద్యార్థులను సన్నద్ధం చేసి అభ్యసన పఠ నాభివృద్ధిపై ఆసక్తి పెరిగేలా చూడాలన్నారు. అదేవిధంగా పాఠశాలలో గ్రంథాలయ నిర్వహణ గురించి అవగాహన కల్పించారు. తరగతి గదిలో గాని ఇంటి వద్ద గాని ప్రతి విద్యార్థి కనీసం 100 గ్రంథాలయ పుస్తకాలు చదవడంతో చదవడంలో నైపుణ్యం పెరుగుతుందన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు కృత్యాధార బోధనకు ప్రాధాన్యతనిచ్చి బోధనోపకరణములతోనే తరగతులకు వెళ్లాలన్నారు. ప్రస్తుత వర్షాకాల సీజన్ లో అంటూ వ్యాధులు ప్రబ లే



ప్రమాద పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని అందించాలన్నారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి,వల్లా రవికుమార్ యాదవ్, రిసోర్స్ పర్సన్స్ మధుమోహన్, వల్లా రమణమ్మ , మధుకుమార్, సతీష్, ప్రధానోపాధ్యాయులు వరమ్మ, వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి సక్రు, హనుమా నాయక్, లత, శ్రీదేవి తదితరులున్నారు.

## మిర్యాలగూడ వార్త

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మిర్యాలగూడ జూలై 24 ప్రభాతవార్త



మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కు ఏఐటీయూసీ అనుబంధ వర్కర్ యూనియన్ డివిజన్ అధ్యక్షులు ఎండి సయ్యద్ ఆధ్వర్యంలో ధీరావత్ లింగానాయక్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వల్లంపట్ల వెంకన్న, రాణి,కుమారి ,ఆదిలక్ష్మి, ఎల్లమ్మ, కృష్ణవేణి, కనకమ్మ ,సుమతి లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సయ్యద్ మాట్లాడుతూ సెంట్రలైజ్డ్ కిచెన్ విధానం ద్వారా పాఠశాల వంట కార్యక్రమాన్ని ప్రైవేట్ సంస్థలకు అప్పగించే విధానాన్ని విరమించుకోవాలన్నారు. వంటలు చేయడానికి ఎవరూ రాని రోజులలో ధైర్యం చేసి, వంట కార్మికులుగా గత 23 ఏళ్లుగా వంటలు చేస్తూ జీవనం సాగిస్తున్న వారి సర్వీసు దృష్ట్యా ఎవ్వరినీ తొలగించకుండా జి.ఓ జారీ చేసి న్యాయం చేయాలన్నారు.ప్రస్తుతం ఇస్తున్న మెనూ, చార్జీలు సరిపోవడం లేనందున, మెనూ చార్జీలు రూ.25 లకు పెంచాలని, అదే విధంగా గ్యాస్.వంట సరుకులు మొత్తం ప్రభుత్వమే సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకొని న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మమ్మ బంటు రాజేశ్వరి నాగమ్మ.మరియమ్మ రహీమునిసా. విజయలక్ష్మి. సుజాత లీలావతి.సత్యవతి. సరళ.పద్మ. లక్ష్మి. నాగమణి.వెంకటమ్మ ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

త్రిపురారం.ప్రభాతవార్త:



ప్రస్తుత వానాకాలం సీజన్ లో సీజనల్ అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని పెద్దదేవుల పల్లి వైద్యాధికారి డాక్టర్ టి. ప్రియాంక అన్నారు. గురువారం స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పెద్దదేవులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పాఠశాల పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పారిశుధ్య నిర్వహణ, తాజా వంటలను మాత్రమే భుజించాలన్నారు. దోమల వ్యాప్తిని నియంత్రించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి విజయలక్ష్మి, వైద్య ఆరోగ్య సిబ్బంది విజయలక్ష్మి, ఏఎన్ఎంలు నాగలక్ష్మి, అనిత, చంద ర్ సింగ్, ఉపాధ్యాయునీ లు తదితరులు

## బిక్షం స్ఫూర్తితో పని చేయాలి.

మిర్యాలగూడ. జులై 24 ప్రభాతవార్త:



తెలంగాణ ఉద్యమకారులు రావుల పెంట బిక్షం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కొరకు ఆయన చేసిన త్యాగాల స్పూర్తితో అందరం పనిచేయాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి అన్నారు. గురువారం బిక్షం వర్ధంతి సందర్భంగా మండలంలోని వెంకటాద్రిపాలెం గ్రామంలో బారాస యువ నేత నల్లమోతు సిద్ధార్థ, కుటుంబ సభ్యులతో కలిసి బిక్షం విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను గుర్తించిన రావులపెంట బిక్షం ఈ ప్రాంత ప్రజలను చైతన్యపరిచి ఉద్యమం వైపు మళ్ళించిన ఘనత ఆయన అన్నారు. ఆయన సేవలు త్యాగాలను స్మరించుకుంటూ పలువురు వక్తలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దానవత్ చిట్టిబాబు నాయక్, ఎడవల్లి శ్రీనివాస్ రెడ్డి, బారెడ్డి అశోక్ రెడ్డి, విద్యాసాగర్,భీమ్లా నాయక్,రమేష్ బాబు, మనోహర్.చందు యాదవ్, పండిట్ శ్రీనివాస్,కామిశెట్టి శ్రీనివాస్,వెంకటేశ్వర్లు. రాష్ట్ర యువ నాయకులు తుమ్మల ఫణి కుమార్ తదితరులున్నారు.

## తోపుచర్ల పాములపాడు మీదుగా బస్సు పునరుద్ధరణ

మాడుగులపల్లి, జులై 24 ప్రభాతవార్త



మిర్యాలగూడ నుంచి సూర్యాపేట కు వెళ్లాలంటే మండలం లోని గ్రామాలైన తోపు చర్ల, సీత్యా తండా, బొమ్మకల్, భీమనపల్లి, కల్వలపాలెం, పాముల పాడు గ్రామాల ప్రజలకు బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న సందర్భం లో, ఆయా గ్రామాల మీదుగా ఆర్ టీ సి బస్సు ను నడపాలని, మండల పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి ద్వారా, స్థానిక ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి సహకారం తో, మిర్యాలగూడ డి ఎం రామ్మోహన్ రెడ్డి ని, కోరగా ఆయన అంగీకరించి బస్సు ను పునరిద్ధరించినందుకు, డిపో మేనేజర్ కు, ఎమ్మెల్యే కు, భీమన పల్లి మాజీ సర్పంచ్ కందిమాళ్ళ మోహన్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమం లో ఆయన వెంట బొమ్మకల్ కాంగ్రెస్ నాయకులు, బీజేపీ నాయకులు తదితరులున్నారు

## .విద్యార్థులకు నోట్ పుస్తకాల అందచేత

మాడుగులపల్లి, జులై 24 ప్రభాతవార్త



ఇందుగుల, ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలోని, విద్యార్థిని, విద్యార్థులకు, శ్రేయాన్ ఖాజా పుట్టినరోజు సందర్భంగా విద్యార్థుల నడుమ కేక్ కట్ చేసిన అనంతరం, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిక్షం తో కలిసి అందచేసిన మామిడి సైదులు, కార్యక్రమం లో జిల్లా ఉన్నత పాఠశాల ఎచ్ ఎం పద్మ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నాగలింగమ్మ, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చౌక ధరల దుకాణాలకు న్యాయమైన బియ్యాన్ని అందించాలి

సబ్ కలెక్టర్ మిర్యాలగూడ. జులై 24 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలో పౌరసరఫరాల స్టాక్ పాయింట్ గోదాంను జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ గురువారం పరిశీలించారు. సాంఘీక సంక్షేమ, ఎస్సీ, ఎస్టీ, బిసి వసతి గృహాలకు, చౌక ధరల దుకాణాలకు నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని గోదాములో పని చేసే సిబ్బందినీ ఆదేశించారు. గోదాములో బియ్యం నిల్వలను ఆయన పరిశీలించారు. బూజు పట్టిన, పురుగులు పడ్డ బియ్యం ఉంటే సరఫరా చేయకుండా పక్కకు పెట్టాలని ఆయన ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ ఎస్.సురేష్ కుమార్ ఉన్నారు.



## ఉపాధ్యాయసమస్యలుపరిష్కరించండి



*నేరేడుచర్ల జూలై 24 ప్రభాతవార్త*

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల తక్షణ పరిష్కారం కోసం దశల వారి పోరాట కార్యక్రమంలో భాగంగా గురువారం టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో నేరేడుచర్ల తహసిల్దార్ సురగి సైదులుకు వినతి పత్రాన్ని అందజేశారు, విద్య, ఉపాధ్యాయ రంగంలో సంవత్సరాలతరబడి పెండింగ్ లో ఉన్న సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలనిఅన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని పి ఆర్ సి నివేదికను వెంటనే తెప్పించుకొని 17 2023 నుండి అమలు చేయాలని సిపిఎస్ రద్దుచేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని పదోన్నతులుబదిలీల షెడ్యూల్ వెంటనే ప్రకటించాలని ,జీవో నెంబర్ 25 ను సవరించి ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలి. 40 మంది విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలని,రిటైర్డ్ అయిన ప్రభుత్వ ఉద్యోగుల బెనిఫిట్స్ అన్నింటిని వెంటనే మంజూరు చేయాలని ,జూనియర్ లెక్చరర్ పదోన్నతులలో స్కూల్ అసిస్టెంట్లకు 40!! వాటాను పునరుద్ధరించాలని, ప్రభుత్వ ఉద్యోగస్తులు అందరికీ త్వరితగతిన హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ,గురుకుల పాఠశాలల టైం టేబుల్ ను శాస్త్రీయంగా సవరించి విద్యార్థులు ఉపాధ్యాయులకు అనుకూలంగా మార్పు చేయాలనిసమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలనిపత్రంలో పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ నేరేడుచర్ల మండల శాఖ అధ్యక్షులు శ్రీనయ్య,ప్రధాన కార్యదర్శి అక్కయ్య బాబు మహిళా ఉపాధ్యక్షురాలు మాధవి,మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు, టీఎస్ యుటిఎఫ్ నాయకులు నాగండ్ల నరసింహారావు, వెంకటేశ్వరరావు, చల్లావెంకటేశ్వర్ రావు,కృష్ణయ్య జానయ్య,యాదగిరి, హుస్సేన్, వరప్రసాద్, వెంకటేశ్వర్ రావు,రవీందర్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు షూ పంపిణీ



*గరిడేపల్లి,జూలై 24, ప్రభాతవార్త*

:మండల కేంద్రంలోని గడ్డిపల్లి, ఎర్రకుంట ప్రాథమిక పాఠశాలలో 70 మంది విద్యార్థులకు షూ మాజీ సర్పంచ్ మాశెట్టి నాగలక్ష్మి శ్రీహరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు తమ వంతు బాధ్యతగా చేయూతనందించాలన్న లక్ష్యంతో విద్యార్థులకు అవసరమైన షూలను ఉచితంగా అందించినట్లు తెలిపారు. విద్యార్థులకు 15వేల రూపాయల విలువ గల షూ పంపిణీ చేసి దాతృత్వాన్ని చాటుకున్న మాజీ సర్పంచ్ మాశెట్టి నాగలక్ష్మి శ్రీహరి లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరస్వామి,రమేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోదేశి దయాకర్,పిన్నెన్ని రాంబాబు, సైదులు,శిరీష, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అమావాస్య అన్న ప్రసాద వితరణ

*హుజూర్ నగర్ టౌన్, జూలై 24, ప్రభాత వార్త :*

హుజూర్ నగర్ పట్టణంలో ని వాసవి క్లబ్,వాసవి వనిత క్లబ్ లెజెండ్ ల ఆధ్వర్యంలో అమా వాస్య సందర్భంగా గురువారం 300 మందికి అన్న ప్రసాద విత రణ దాతల సహకారంతో నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో విజిటింగ్ ఆర్ సి పైడిమర్రి సతీ ష్, జెడ్ సి రామ నరేష్, వాసవి క్లబ్ అధ్యక్షుడు కరాలపాటి పా పారావు ప్రధాన కార్యదర్శి వీర వల్లి వెంకటేశ్వర్లు వాసవి వనిత క్లబ్ లెజెండ్ అధ్యక్షురాలు పోలి శెట్టి ఝాన్సీ రాణి వెంకటేశ్వర్లు, కార్యదర్శి తిపురిశెట్టి ప్రవళిక హరీష్, కోశాధికారి కొండా లీల, కాళంగి చిన్న నరసింహారావు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మట్టపల్లి వెంకటనారాయణ, దోర్నాల ద యాకర్, పెండ్యాల నాని, కనమ ర్లపూడి ఆదినారాయణ, గెల్లీ పు రుషోత్తం పెనుగొండ వెంకటేశ్వ ర్లు బూరుగు శ్రీనివాసరావు గుడి పాటి ప్రవీణ్ ఇరుకుల్ల దుర్గాప్ర సాద్ బూరుగు శీను, నరేందర్, వీరవల్లి కిరణ్ చల్లా నిత్యశ్రీ చిలంచర్ల గీతా ఆనంద్, కరాల పాటి ఈశ్వరమ్మ చేపూరి పావని సోమిశెట్టి స్రవంతి, మోనిక, ఆరే టి వెంకట లక్ష్మి తమ్మన సుజాత తదితరులు

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

*మేళ్లచెరువు జూలై 24 ప్రభాతవార్త*

స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో గురువారం ఉపాధ్యాయుల తక్షణ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘాల పోరాటకమిటి ఆధ్వర్యంలో తహసిల్దార్ నూకల రాజేందర్‌రెడ్డికు వినతిపత్రాన్ని అందజేశారు. ఉపాధ్యాయుల తక్షణ సమస్యల పరిష్కారం కోసం మూడు దశలవారీ పోరాటంలో భాగంగా మొదటిదశగా తహసిల్దార్‌ల ద్వారా వినతిపత్రాలను ముఖ్యమంత్రికి చేరే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని దీనిద్వారా పరిష్క రించకపోతే ఇంకా రెండవదశ, మూడవదశ పోరాటాలు పెద్దగా తీవ్రంగా ఉంటాయని ఉపాధ్యాయ సంఘ నాయకులు అన్నారు. ఈకార్యక్రమాలలో యుటి ఎఫ్ అధ్యక్షులు కె.ఆంజనేయులు,ప్రధాన కార్యదర్శి ఎన్.శ్రీనివాస్,ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీల ముఖ్య నాయకులు హనుమంతరావు,శ్రీమన్నారాయణ,జానీ,అబ్దుల్ రహీం,నర్సింహారావుతోపాటు అనేక మంది ఉపాధ్యాయులు,సంఘ నాయకులు పాల్గొన్నారు.

## తెలుగు సాహిత్యంలో జాషువాకు ప్రత్యేక స్థానం



*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 24 ప్రభాతవార్త*

తెలుగు సాహిత్యంలో గుర్రం జాషువాకు ప్రత్యేక స్థానం ఉందని రిటైర్డ్ ఎంప్లాయ్, సామాజిక ఉద్యమకారుడు బయ్యారపు రామారావు అన్నారు. గురువారం హుజూర్‌నగర్ పట్టణంలోని టౌన్‌హాల్‌లో నవయుగ చక్రవర్తి, పద్మవిభూషణ్, కవికోకిల దివంగత గుర్రం జాషువా వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అంటరానితనాన్ని తన రచనల ద్వారా, కవితల ద్వారా ప్రపంచానికి తెలియజేసిన గొప్ప కవి గుర్రం జాషువా అని వేయికిపైగా ఆయన రచనలతో సన్మా నాలు చేయించుకున్న ఘనుడు అన్నారు. ఈ సందర్భంగా గుర్రం జాషువా సాహిత్య వేదిక నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారుడిగా బయ్యారపు రామారావు,అధ్యక్షులుగా బయ్యారపు రవీందర్,ప్రధాన కార్యదర్శిగా మీసాల వీరబాబు,వర్కింగ్ ప్రెసిడెంట్ న్యాయ సలహాదారుడిగా వేల్పుల మోషే,కార్యదర్శిగా కొల్లోజు నాగేంద్రచారి,ప్రచార కార్యదర్శిగా కొత్తపల్లి మధుసూదన్,కోశాధికారిగా భీమపంగు వెంకటేశ్వర్లు,సహాయ కార్యదర్శిగా తురక అంజయ్య,సహాయ కోశాధికారిగా కర్నె శ్రీనులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా,విద్యా ర్థులు మీరా,రాజు,రమేష్ పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ ను అడ్డుకునే రాజకీయ పార్టీలకు సత్తా చూపుతాం

*హుజూర్ నగర్ టౌన్, జులై 24, ప్రభాతవార్త :*

రాబోయే స్థానిక సంస్థల ఎన్నిక ల్లో బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు అడ్డుకునే పార్టీలకు ఎన్నికల్లో తమ సత్తా చూపుతా మని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజ య నాయుడు అన్నారు గురువా రం హుజూర్ నగర్ లో బీసీ సంఘం ముఖ్య నాయకుల సమవేశంలో అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం శాసన సభలో 42!! బీసీలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించా లని బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపితే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజె పి ప్రభుత్వం అడ్డుకుం టుందని బీసీ లందరూ ఆ పార్టీ విధానాన్ని గమనించి రాబోయే అన్ని ఎన్ని కల్లో తగిన గుణపా ఠం చెప్పేందుకు బీసీలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు అలాగే బిఆర్ఎస్ పార్టీ బీసీల పట్ల దొంగ నాటకాలు ఆడుతూ అధికారంలో ఉన్నంతసేపు బీసీ లకు చేయాల్సిన ద్రోహం చేసి ఇప్పుడు బీసీల పట్ల లేని ప్రేమ కురిపిస్తున్న విషయం బీసీలంద రూ గమనించాలన్నారు అధికా రంలో ఉన్న 10 సంవత్సరాల పాటు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ జ్యోతిరావు పూలే జయంతి, వర్ధంతి లను ఏనాడు నిర్వహించలేదని ఆయన చిత్ర పటానికి కనీసం పూలమాల కూ డా వేయలేదని విమర్శించారు. తమ, ఇతర పార్టీల బి సి ఎమ్మె ల్యేలకు కనీసం అపాయింట్మెంట్ కూడా ఇవ్వని అగ్రకుల అహంకా రి దొర కేసీఆర్ అన్నారు ఇ ప్పుడు బిఆర్ఎస్ పార్టీ బీసీల పట్ల వల్లమాలిన ప్రేమ కురిపిం చటం వెనక ఆంతర్యం ఏమిటో బీసీ మేధావులు నాయకులు గుర్తుం చుకోవాలన్నారు. బీసీ బిల్లు కొరకు రాష్ట్ర మంత్రిమం డ లి పంపిన ఆర్డినేన్స్ ను రాష్ట్ర గవర్నర్ తక్షణమే ఆమోదం తెల పాలని డిమాండ్ చేశారు. పోరా టాలతోనే బీసీ హక్కుల సాధన సాధ్యమని అన్ని బీసీ సంఘాలు ఐక్యంగా నిలబడి 42 శాతం రిజర్వేషన్ సాధించుకో వాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు జడ శ్రీనివాస్, జక్కుల రమేష్, కొమర్రాజు వెంకట్, జక్కుల రమణ పాల్గొ న్నారు




## ఘనంగా ఆషాఢ అమావాస్య అర్చనలు



*మేళ్లచెరువు జూలై 24 ప్రభాతవార్త*

స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి స మేత శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీకృష్ణ ఆలయంలో గురువారం ఆషాఢ అమావాస్య అర్చనలు, అ భిషేకములు, హారతులు, పల్లకీ సేవలు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ,శివధనుంజయశర్మ,సుదర్శనం ప్రసాదాచార్యులు,మోహన కృష్ణమాచార్యులు,నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసా దాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు,బట్టర్ శేషు,స్వర్ణ యాజివెంకటనారాయణ,వామదేవ శివాచార్య,మారేపల్లి పవన్‌కుమారాచార్యులు, అధిక సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులంతా శ్రద్ధగా పట్టుదలతో చదువుకోవాలి

*మేళ్లచెరువు జూలై 24 ప్రభాతవార్త*



స్థానిక ప్రభుత్వ గిరిజన సాంఘిక సంక్షేమ పాఠశాలలో గురువారం ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ మధ్యాహ్న భోజన వంటలను,మిషన్ భగీరధ పైపులైన్ పనులను, అదనపు మల, మూత్రశాలల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో విద్యార్థులతో మాట్లాడుతూ శ్రద్ధగా, పట్టుదలతో మంచిగా చదువుకోవాలని కోరారు. అసౌకర్యం లేకుండా కనీస సౌకర్యాలను కల్పిస్తున్నామని అన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తేవాలని కోరారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ భోజనం పోషకాహారములతో నాణ్యతగా పెట్టాలని కోరారు. పరిశుభ్రతను పాటించాలన్నారు. విద్యార్థులందరినీ ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, చదువులతోపాటు క్రీడలు, క్రమశిక్షణ, సభ్యత, సంస్కారములు నేర్పా లని కోరారు. ఈ కార్యక్రమాలలో ఉపాధ్యాయులు, విద్యార్డులు పాల్గొన్నారు.

## ఈత మొక్కలను శ్రద్ధగా పెంచాలి

*మేళ్లచెరువు జూలై 24 ప్రభాతవార్త*



మండలంలోని రామాపురం గ్రామంలో గురువారం వన మహోత్సవ కార్యక్రమాలలో భాగంగా చెరువు కట్టలపై ఈత మొక్కలను నాటారు. ఈ సందర్భం గా కార్యదర్శి దొంతగాని శ్యాంకుమార్ మాట్లాడుతూ ఈత మొక్కలను శ్రద్ధగా పెంచాలని కోరారు. వనమహోత్సవం కార్యక్రమాలను విజయవంతం చే యాలని, గ్రామ ప్రజలంతా మొక్కలను నాటాలని, శ్రద్ధగా పెంచాలని కోరారు. ఈ కార్యక్రమాలలో వెంకటేశ్వర్లు, వీరయ్య, జ్యోతి, రమణ, కాశీనాధం, ఏసమ్మ, ఈశ్వరమ్మతోపాటు గ్రామ పంచాయితీ మరియు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## తీజ్ పండుగలో పాల్గొన్న ప్రభుత్వ విప్



తుర్కపల్లి, జూలై 24 ప్రభాతవార్త

త్తుర్కపల్లి మండలం మాదాపురం గ్రామపంచాయతీ పరిధిలోని కేవుల తండాలో బంజారాల తీజ్ పండుగ వేడుకల్లో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన ప్రజలు సాంప్రదాయ దుస్తులతో నృత్యం చేస్తూ అందరిని ఆకర్షించారు. నవధాన్యాలను బుట్టలో వేసి తొమ్మిది రోజులపాటు పూజలు చేసి దానిని తలలో పెట్టుకుని తండాలో ఊరేగింపు చేస్తారు .ఈ పండుగ వేడుకల్లో బీర్ల ఐలయ్య పాల్గొని వారితో కలిసి లంబాడి డాన్స్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల సాంప్రదాయ పండుగలో తీజ్ పండుగ ముఖ్యమైందని, గిరిజనులందరూ సుఖసంతోషాలతో, పాడిపంటలు బాగా పండి సంతోషంగా ఉండాలని నిర్వహించే పండుగలో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, తహసిల్దార్ దేశ నాయక్, ఎస్సై తక్యుద్దీన్ ,కాంగ్రెస్ నాయకులు, గిరిజన నాయకులు పాల్గొన్నారు

## తుఫాన్ ప్రభావం
## ఆలయానికి తగ్గిన ఒకరోజు ఆదాయం



యాదగిరిగుట్ట, జూలై 24 ప్రభాతవార్త

తుఫాన్ ప్రభావం, ఆషాడమాసం, అమావాస్య కావడంతో గురువారం యాదగిరిగుట్ట శ్రీ లక్షీ ్మనరసింహస్వామి వారి ఆలయం ఒకరోజు ఆదాయం భారీగా తగ్గింది. వివిధ కైంకార్యాల ద్వారా దేవస్థానానికి శ్రీస్వామివారి ఆదాయము ..9,38,408 రూపాయలు మాత్రమే వచ్చాయి. శ్రీ స్వామి వారికి 150 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. కళ్యాణ కట్ట 7,500/, ప్రధాన బుకింగ్. 35,800/,కైంకర్యములు 600/, సుప్రభాతం 5,100/, బ్రేక్ దర్శనం 83,400/వ్రతాలు 3,200/వాహన పూజలు 1,400/వి ఐ పి దర్శనం 1,20,,000/ ప్రచారశాఖ 5,400/, పాతగుట్ట 6,900/కొండపై ్కి వాహన ప్రవేశం 1,43,000/యాదఋషి నిలయం 22,912/సువర్ణ పుష్పార్చన 33,716/శివాలయం 10,600/, శాశ్వత పూజలు 35,000/పుష్కరిణ 450/ ప్రసాదవిక్రయం 4,13,550/లాకర్స్ 300/ అన్నదానం 6,580/ ప్రసాద వితరణ ద్వారా 3000 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు వివరించారు. ఆలయ రిటైర్డ్ ఉద్యోగి అన్నం దాస్ రాములు కుటుంబం శ్రీ స్వామివారి నిత్య కళ్యాణం ఉత్సవం బ్రహ్మోత్సవం పూజల్లో పాల్గొని మొక్కలు తీర్చుకున్నారు. అర్చకులు ఆశీర్వచనం చేసే తీర్థప్రసాదాలు అందజేశారు.



## ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆర్థిక సాయం



రాజపేట, జూలై 24 ప్రభాతవార్త

రాజపేట మండలం ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తోటి ఇద్దరు ఫోటోగ్రాఫర్లకు గురువారం ఆర్థిక సాయం అందించి మానసిక ధైర్యం ఇచ్చారు. మీనాక్షి పంక్షన్ హాల్ లో సమావేశం నిర్వహించిన సందర్భంగా అసోసియేషన్ సభ్యులైన బేతి రవి, గొర్రెంకల ఉపేందర్ లు అనారోగ్య సమస్యతో బాధపడుతూ సర్జరీ చేసుకుని వచ్చిన వారికి అసోసియేషన్ సభ్యులు వారి గృహంలో కలిసి పరామర్శించారు. ఒక్కొక్కరికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో మండల గౌరవ అధ్యక్షులు బిర్రు సురేష్, పెంట రామకృష్ణ, అధ్యక్షులు బిర్రు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు చాట్లపల్లి సిద్దు, పదీరు పాండు, ఎలగందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

యాదగిరిగుట్ట, జూలై 24 ప్రభాత వార్త

య్యాదగిరిగుట్ట లోని వైకుంత ద్వారం వద్ద గురువారం బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. జన్మదిన వేడుకలలో పాల్గొనడానికి ఆలేరు నుండి పాదయాత్ర గా తరలివచ్చిన కార్యకర్తలకు ఆయన ఘన స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్రి వెంకటయ్య, పాపట్ల నరహరి, గడ్డమీద రవీందర్ గౌడ్, మిట్ట వెంకటయ్య ,అంకం నరసింహ, ముఖ్యర్ల సతీష్ యాదవ్, మాటూరు బాలయ్య, అవుల సాయి యాదవ్, కసాబు శీను ,సుక్కల ఉప్పలయ్య ,సయ్యద్ బాబా తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరం

యాదగిరిగుట్ట, జూలై 24 ప్రభాతవార్త

మండలంలోని సైదాపురం గ్రామంలో ధన్వంతరి ఆలయం ఓజోన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ పలు కారణాలవల్ల హైదరాబాద్ కి వచ్చి వైద్యం చేయించుకునే పరిస్థితి లేని వారి కోసం మెడికల్ క్యాంపు నిర్వహించామని తెలిపారు. క్యాంపు కోఆర్డినేటర్స్ భాస్కర్ అనిల్ వివేక్ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ప్రధాన అర్చకులు కాటూరి శ్రీనివాసచార్యులు స్థానా చార్యులు భాస్కరాచార్యులు పూజారులు డాక్టర్లు భక్తులు పాల్గొన్నారు.

## ప్రశాంతపురి తండాలో చోరీ

చింతపల్లి,24జూలై,ప్రభాతవార్త:

మండల పరిధిలోని ప్రశాంతపురి తండాలో గురువారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన సంఘటన చోటు చేసుకుంది.పోలీసులు,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం తండాకు చెందిన ఇస్లావత్ శ్రీను రాత్రి భోజనం చేసిన అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఇంటి పెంట్హౌస్లో నిద్రించారు. తెల్లవారుజామున లేచి చూసేసరికి ఇంట్లో ఉన్న బీరువా తాళాలు పగులగొట్టి బీరువాలో ఉన్న సుమారు 3తులాల బంగారం,పట్టా గొలుసులతో పాటు నగదును అపహరించినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించగా,సంఘటనాస్థలానికి చేరకుకున్న పోలీసులు నల్లగొండ క్లూస్టీం




## గ్రామపంచాయతీ సిబ్బందికి నూతన వస్త్రాల అందజేత



తుర్కపల్లి ,జూలై 24 ప్రభాతవార్త

త్తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామపంచాయతీ సిబ్బందికి బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన వస్త్రాలను అందజేశారు. గ్రామానికి అంగన్వాడీ భవన శంకుస్థాపనకు విచ్చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను గ్రామపంచాయతీ సిబ్బంది నూతన వస్త్రాలు అడగడంతో ఆయన పంపించడంతో ఆనందంగా ఉందని గ్రామపంచాయతీ సిబ్బంది హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజు, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, కారోబార్ శ్రీశైలం, బానోతు రంజా, బొడ్డు బాల నరసింహ, కోట బిక్షపతి, మల్లేష్, గుంటి బాల మల్లేష్, గడ్డమీది కిష్టయ్య, కోట శ్రీనివాస్, జిట్ట రాజు, బాలు యాదవ్, ప్రవీణ్ ,మల్లెబోయిన కుమార్ ,రాసాల ఐలేష్, మల్లెబోయిన శివకుమార్, దయాకర్ జీవన్ పాల్గొన్నారు

## విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి




మోటకొండూర్ జులై 24 ప్రభాత వార్త

విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో విద్యార్థులకు యాంటీ డ్రగ్ ,సైబర్ క్రైమ్, చైన్ స్నచింగ్,మూఢ నమ్మకాలు తదితర అంశాలపై అవగాహన కల్పించి. విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు బాల్య దశ అనేది చాలా కీలకమైన దశ అని ఈ దశలో ఎలాంటి చెడు అలవాట్లకు గురికాకుండా శ్రద్ధగా చదువుపై ఫోకస్ చేయాలని అన్నారు. అలాగే సైబర్ నేరాలు, డ్రగ్స్ వాటిపై విద్యార్థులు చిన్నప్పటినుండే అవగాహన కలిగించుకొని వాటి బారిన పడకుండా ఉండాలని తెలియజేయాలని .ఈ కార్యక్రమంలో ఏంఈవో రఘురాంరెడ్డి ,ఏ ఎస్ ఐ మల్లేష్ ,కానిస్టేబుల్ మధు, జాన్ రెడ్డి సాయికుమార్, పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



మోటకొండూర్ జూలై 24 ప్రభాత వార్త

మండల కేంద్రంలో బి అర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి జివిలికపల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బోట్ల నరసింహ,బొట్ల మహేష్, బోట్ల పాండు, బాల్దా ఐలయ్య, బోలగానిలక్షీ ్మనారాయణ,దడిగ మధు,బోట్ల ప్రశాంత్ ,వంగపెల్లి సురేష్, కొల్లూరి నర్సింగ్, బొట్ల సురేష్, జంప్పాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత


*నూతనకల్.. జులై 24 ప్రభాతవార్త..*

మండల పరిధిలోని అలుగునూర్ గ్రామానికి చెందిన రేసు మల్లయ్య ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో అతనికి సి ఎం ఆర్ ఎఫ్ చెక్కును గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ఆదేశానుసారం ఈ చెక్కును అందజేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సేవాలాల్ అధ్యక్షులు పాల్వాయి నాగరాజు డి సి సి జిల్లా కార్యదర్శి గుగులోత్ కృష్ణ నాయక్



మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి యూత్ నాయకులు ములకలపల్లి గణేష్ రమేష్ నాయక్ బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# సూర్యాపేట వార్త



# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

*.మోతె..జూలై 24 ప్రభాత వార్త...*

కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను మోతె మండల కేంద్రం లో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శీలం సైదులు యాదవ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి,మిఠాయిలు పంచారుఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపి, ఐటీ రంగంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన నాయకుడు కేటీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అరే లింగారెడ్డి,బిఆర్ఎస్ మండల పార్టీ కార్యదర్శి మద్ది మధుసూదన్ రెడ్డి, మిక్కిలినేని సతీష్ బాబు, సోషల్ మీడియా మండల అధ్యక్షులు బొర్రా సతీష్, శంకర్ నాయక్, గుండాల గంగులు,సంజీవరెడ్డి, దేవుల నాయక్ ,పగడాల వెంకట్ రెడ్డి, ఇండ్ల వెంకటేశం, మైనంపాటి శ్రీనివాస్ రెడ్డి ,



కాంపాటి వెంకన్న ,జిల్లపల్లి ముత్తయ్య, పిట్టల నగేష్, గాంధీ, సుధాకర్ శోభ ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని తహసిల్దార్ కు వినతి.

*నాగారం జూలై 24 ప్రభాతి వార్త*



యు ఎస్ పి సి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం నాగారం తహసిల్దార్ హరి కిషోర్ శర్మ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. అన్ని క్యాడర్లలో బదిలీలు పదోన్నతుల షెడ్యూలు తక్షణమే విడుదల చేయాలన్నారు. జీవో నెంబర్ 25 ను సవరించి ప్రతి ప్రాథమిక పాఠశాలలో తరగతి కి ఒక ఉపాధ్యాయున్ని నియమించాలి అన్నారు. ఉపాధ్యాయుల అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి అని అన్నారు. పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులకు పెన్షనరీ బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు .సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలనీ కోరారు. ఏకీకృత సర్వీసు నిబంధనల ప్రకారం డిఇఓ ఎంఈఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. 5571 ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల పోస్టులను మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యు ఎస్ పి సి ఉపాధ్యాయ నాయకులు వి. మల్లయ్య బి.శ్రీనివాస్ పి. నాగు మహేష్ సి హెచ్.రవి శ్యాంసుందర్ రెడ్డి పి.రమేష్ ఉమ రామదాసు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ జన్మదిన వేడుకలు.

*త్రిపురారం. ప్రభాతవార్త:*

బారాస రాష్ట్ర కార్యనిర్వాహ క అధ్యక్షులు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో పార్టీ మాజీ మండల అధ్యక్షులు అనుముల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బారాసపాలనలో రాష్ట్ర మంత్రిగాఐటీ, పారిశ్రామికరం గాన్ని అభివృద్ధి చేసి దేశానికే దిక్సూచిగా నిలిపారన్నారు. స్థూల జాతీయోత్పత్తిలో తలసరి ఆదాయాన్ని పెంచి ఉపాధి రంగాన్ని మెరుగుపరిచారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పామోజు వెంకటాచారి, ఏఎంసీ మాజీ చైర్మన్ కామర్ల జానయ్యా, అనుముల శ్యాంసుందర్ రెడ్డి, మజ్జిగ వెంకట్ రెడ్డి, దస్తగిరి, జంగిలి శ్రీనివాస్, బైరం కృష్ణ, సుధాకర్ రెడ్డి నగిరి శ్రీను, వెంకన్న, యాదయ్యా, సయ్యద్ తదితరులున్నారు.

# బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు.

*తిరుమలగిరి జూలై 24 ప్రభాతవార్త.*

తుంగతుర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ తిరుమలగిరి మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్,రైతు కోఆర్డినేటర్ నరోత్తం రెడ్డి,బర్ల వెంకన్న,మూల వెంకట్ రెడ్డి,మైనార్టీ సెల్ అధ్యక్షులు షకీల్,తీది సెల్ అధ్యక్షులు రవీందర్,ళీది సెల్ అధ్యక్షులు కందుకూరు బాబు,గ్రంథాలయ మాజీ చైర్మన్ సురేందర్,కోటగిరి నరేష్, బిఆర్ఎస్ పార్టీ యూత్ సూర్యాపేట జిల్లా నాయకులు దయా యాదవ్,రామ్మూర్తి,మైనార్టీ సెల్ అధ్యక్షులు జావిదిఆళి,సీనియర్ నాయకులు వీరయ్య,మధు,రమేష్ , శీను విజయ్,సందీప్,జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

*మద్దిరాల/ జులై24:ప్రభాత వార్త :*

మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎస్ ఏ రజాక్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, మండల సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా నాయకులు దుగ్యాల రవీందర్ రావు, పార్టీ లీగల్ సెల్ నాయకులు జీలకర చంద్రమోళి, శేరి భద్రారెడ్డి,కోడి శ్రీను, వడ్డాణం మధుసూదన్, వల్లపు యాకయ్య,దామెర్ల వెంకన్న,మల్లాల నర్సయ్య, బద్దం అమృతారెడ్డి, సంజీవ రెడ్డి,సూరినేని తిర్మల్ రావు, సురారపు రాజు, వెలుగు వెంకన్న, రేసు వెంకన్న, ఉపేందర్, నల్ల మధు, పల్లా శ్రీకాంత్, గోల్కొండ మల్లేష్,లి. వెంకన్న, తోట మురళి,పొన్నం పెద గండయ్య, చామకూరి మల్లయ్య, రాంపాక నాగరాజు, పగిండ్ల బిక్షం, పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు.

*నూతనకల్.. జులై 24 ప్రభాతవార్త....*

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం గురువారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేశారు అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ చూడి లింగారెడ్డి గాడిదల లింగరాజు బిక్కి బుచ్చయ్య కొచ్చర్ల బాబురావు మొగుళ్ల వెంకన్న రేసు వెంకటేశ్వర్లు బత్తుల విద్యాసాగర్ మధు కనకటి మహేష్ మల్లికార్జున్ వీరు యాదవ్ యాదగిరి మల్లయ్య సత్తిరెడ్డి సాయి మహేష్ యాకూబ్ చారి సురేందర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కే టీ ఆర్ జన్మదిన వేడుకలు



*మిర్యాలగూడ. జూలై 24 ప్రభాతవార్త*

భారత్ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కే టీ ఆర్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో భారీ కేక్ ని మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి, యువనాయకులు నల్లమోతు సిద్ధార్థ లు కట్ చేసి నాయకులు కార్యకర్తలకు పంచారు. తెలంగాణ ప్రజల భవిష్యత్ ఆకాంక్ష కే టీ ఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమములో నాయకులు దుర్గంపూడి నారాయణరెడ్డి, చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్, బైరం సంపత్, ఏం.డి యూసుఫ్, ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, ఇలియాస్, మాజీద్,పెద్ది శ్రీనివాస్ గౌడ్, కుందూరు వీర కోటిరెడ్డి, ఆంగోతు హాతిరాం నాయక్, పోకల రాజు, కట్ట మల్లేష్ గౌడ్, రాములు గౌడ్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, ఎండి షోయబ్, ఎర్రమళ్ళ దినేష్, ఐల వెంకన్న, పేరాల కృపాకర్రావు, కొత్త మర్రెడ్డి, సాదినేని శ్రీనివాసరావు, పూనాటి లక్ష్మీ నారాయణ, తుమ్మల ఫణి కుమార్. అన్నపర్తి గంగాధర్. షహనాజ్ బేగం, పెండ్యాల పద్మ, కోదాటి రమ, గయాస్, పద్మశెట్టి కోటేశ్వరరావు, చిన్నం రమేష్ బాబు, అంజి, బల్లెం అయోధ్య, గంటా శ్రావణ్ రెడ్డి, గంగుల బిక్షం యాదవ్. ఎలుగుబెల్లి నాగరాజు, బారెడ్డి అశోక్ రెడ్డి, సాయన్న, శ్యాంసుందర్ రెడ్డి, లింగరాజుతదితరులు పాల్గొన్నారు. ..ఆశాజ్యోతి ఆశ్రమంలోఅన్నదానం: బీ ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టీ ఆర్ పుట్టినరోజు పురస్కరించుకొని గురువారం ఆశా జ్యోతి మానసిక వికలాంగుల కేంద్రం విద్యార్థులకు బీ ఆర్ ఎస్ యువనేత నల్లమోతు సిద్ధార్థ అన్నదానం చేశారు. కార్యక్రమం లో దాత కుందూరు శ్యాం సుందర్ రెడ్డి. ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి. నాయకులు తుమ్మల ఫణి కుమార్. పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్. చందు తదితరులు పాల్గొన్నారు.

# మూసి ప్రాజెక్టుకు చేరుతున్న వరద నీరు

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

మూసి ప్రాజెక్టు పరివాహకు(క్యాచ్ మెంట్ ఏరియా) ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో మూసి ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. ఇన్ఫ్లో అధికమైంది. ప్రస్తుతము మూసి ప్రాజెక్టుకు 1427 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుందని సూర్యాపేట ఎన్ఎస్పి అధికారులు తెలిపారు. నేడు ఉదయం మూసి ప్రాజెక్ట్ రెండు క్రస్ట్ గేట్ల నుండి 1260 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో పరివాహపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎన్ఎస్పి అధికారులు సూచించారు. సూర్యాపేట జిల్లాలో రత్నాపురం, రామవరం, హనుమతండా, వెంకట రాంపూర్ టేకుమట్ల, నంద్యాల గూడెం, కొంక తిమ్మని అన్నారం, సర్కిల్ పేట, కసరాబాద్, అనాజిపురం, అనంత రామ్, దోస పహాడ్, సజ్జపురం, గంట వారి గూడెం, ఎల్లారం, సోమవరం, చింతకుంట్ల, పుల గంబండ తండా, మూసి వొద్దు సింగారం, ఎల్లాపురం, శూన్య పహాడ్ గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా నల్లగొండ జిల్లాలోని బొప్పారం, కాసన గోడు, చీకటి గూడెం, కొత్తపేట, ఉప్పల పహాడ్, కొప్పోలే, భీమారం, అమంగల్, లక్ష్మీదేవి గూడెం, రావులపెంట, రాజాపేట, నరసింహుల గూడెం, తక్కెలపాడు, కాల్వపల్లి, ఆలగడప, రాయలపాలెం, ముల్కల్ కాల్వ, కేశవాపూర్, తుంటకుంట విల్ల, వజీరాబాద్, వాడపల్లి గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. మరో రెండు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొనడంతో అధికారులు అప్రమత్తమై ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. ఎక్కడ సమస్యలు ఉత్పన్నం కాకుండా చూస్తున్నారు.

# న్యూఢిల్లీ లో ముఖ్యమంత్రి ని కలిసిన యువజన కాంగ్రెస్ నాయకులు.

*తిరుమలగిరి జూలై 24 ప్రభాతవార్త.*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి గురువారం నాడు మర్యాద పూర్వకంగా కలిసిన యువజన కాంగ్రెస్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ తో కలిశారు



# మీకు అన్యాయం జరిగితే జవాబు దారీతనం

### అంగవైకల్యం ఉన్న వికలాంగులకు మండలానికి ఒక రిహాబిటేషన్ సెంటర్

### అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ ఇప్పించే బాధ్యత నాది

*సంస్థాన్ నారాయణపురం, జూలై 24 ప్రభాతవార్త*

మండలంలోని దాకు తండా, రాధానగర్ తండా, పోర్లగడ్డ తండాలో ఉదయం మార్నింగ్ వాక్ చేసుకుంటూ తండావాసులు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ప్రదానంగా తండాలలో నెలకొని ఉన్న భూ సమస్యలు, అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, దశబ్దాలుగా పెండింగ్ లో ఉన్న పింఛన్లు, రోడ్ నెట్వర్క్ సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించే బాధ్యత నాదని, గిరిజన తండాల్లో రోడ్డు సమస్య తీవ్రంగా ఉందని త్వరలోనే అన్ని తండాలకు లింకు రోడ్లను ఏర్పాటు



చేయిస్తానన్నారు.కొడుకులకు చిన్న ప్రభుత్వ ఉద్యోగం ఉంటే గత ప్రభుత్వం పెన్షన్లు ఇవ్వలేదు. ఈ ప్రభుత్వంతో మాట్లాడి ప్రభుత్వ ఉద్యోగం ఉన్న తల్లిదండ్రులకు పెన్షన్లు ఇచ్చే విధంగా సీఎంతో మాట్లాడతానన్నారు.. పూర్తిగా అంగవైకల్యం ఉన్న వికలాంగులకు మండలానికి ఒక రిహబిడేషన్ సెంటర్ ను ప్రభుత్వంతోనైన లేదా కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా నైనా త్వరలోనే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

# కార్పొరేట్ విద్యను తలదన్నేలా ఆలేరు నియోజకవర్గ స్కూల్ ను మారుస్తా

### కూతురు సక్వాల్ పటేల్ జన్మదినం సందర్భంగా

### బూట్ల పంపిణీ లో తీన్మార్ మల్లన్న

*బొమ్మలరామారం జులై 24 ప్రభాతవా*



విద్య, వైద్య రంగాల్లో సమూల మార్పుల కోసం నిరంతరం కృషి చేయనున్నట్లు, వచ్చే ఏడాది మరిన్ని సేవా కార్యక్రమాలను ఆలేరు నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టనున్నట్లు ఎమ్మెల్సీ చింతపండు నవీన్ కుమార్! తీన్మార్ మల్లన్న తెలిపారు. గురువారం బొమ్మలరామారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాట చేసిన బాట షూస్ పంపిణి కార్యక్రమం ఎంఈఓ రోజా రాని అధ్యక్షత వహి ంచగా తన కూతురు చింతపండు సక్వాల్ పటేల్ జన్మదిన పురస్కరించుకొని మండలంలోని 8ఉన్నత 42 ప్రాథమిక పాఠశాల లోని విద్యార్థుల 2232 మందికి ఉచితంగా బూట్లు, సాక్స్ పంపిణీ



కార్యక్రమాన్ని తీన్మార్ మల్లన్న చేపట్టిన సందర్బంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు ఓటర్లు కాకపోవడంతో నాయకులు ప్రత్యేక శ్రద్ధ విద్యార్థులపై చూపరని, తాను కూడా రాజకీయం చేసే సమయంలోనే రాజకీయం చేస్తానని చెప్పారు. కార్పొరేట్ విద్యార్థులను తలదన్నే రీతిలో వచ్చే ఏడాది ఆలేరు నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు తగు సహకారం అందిస్తామని తీన్మార్ మల్లన్న హామీ ఇచ్చారు. సిస్టం ను మార్చేందుకే రాజకీయాల్లోకి వచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులు విద్యా వ్యవస్థ విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల కంటే ఎన్నో రెట్లు మెరుగు అన్నారు. . గత సంవత్సరం మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాల్లో నోటు పుస్తకాలు అందించినట్లు ఈసారి ఆలేరు నియోజకవర్గం లోని అన్ని మండలాలలో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులందరికీ బూట్లు, సాక్స్ అందజేస్తున్నట్లు ఆయన చెప్పారు. తన సొంత గ్రామం మాదాపురంలో గతంలో ప్రో కబడ్డీ ని సుమారు 30 లక్షల రూపాయలతో నిర్వహించిన విషయాన్ని ఆయన గుర్తుచేసి విద్యార్థులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసినట్లు తీన్మార్ మల్లన్న చెప్పారు. లక్ష్యాలు నెరవేరే విధంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ముందుకు సాగాలని ఆయన విద్యార్థులను కోరారు. చదువుతోనే బంగారు భవిష్యత్తు ఉంటుందని మల్లన్న చెప్పారు. జిల్లా విద్యాధికారి సత్యనారాయణ మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న ప్రోత్సాహం అభినందనీయమని కొనియాడారు. గతంలో కంటే ఈ ఏడాది అధిక సంఖ్యలో ప్రైవేటు విద్యాసంస్థల నుండి విద్యార్థుల ప్రభుత్వ పాఠశాలలో చేరిన డి.ఈ.ఓ గుర్తు చేశారు. జిల్లాలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఘనత తనది కాదని ఉపాధ్యాయులదేనని డీఈవో చెప్పారు. తీన్మార్ మల్లన్న ప్రోత్సాహాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు లక్ష్యసాధన దిశగా పయనించాలన్నారు. ఎంఈఓ రోజరాణి మాట్లాడుతూ మా స్కూల్ విద్యార్థులకు షూస్ పంపిణి చేయటం అభినందనీయం అని అన్నారు విద్యార్థుల పక్షాన కృతజ్ఞతలు చెప్పారు. ఎమ్మెల్సీ, క్యూ న్యూస్ ద్వారా విద్యాభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్నను ఎంఈఓ రోజరాణి ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. మండల కేంద్రంలో టీచర్లు చేనేత శాలులతో సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్ ప్రధానోపాధ్యాయులు వరలక్ష్మి డిప్యూటీ యం ఆర్ ఓ సునిల్ బీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు సుధాగాని హరిశంకర్ తిరుమని నాగరాజు మాజీ ఎంపీటీసీ లు పక్కర్ రాజేందర్ రెడ్డి శ్రీహరి నాయక్ జూపల్లి బాలకృష్ణ.ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తీన్మార్ మల్లన్న ను ముందుగా విద్యార్థులు ప్రత్యేకంగా నృత్యం చేస్తూ ఘనంగా స్వాగతం పలికారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందించాలి

*మోత్కూర్ జులై 24 ప్రభాతవార్త*

ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ దుకాణం దారులు రైతులకు నాణ్యమైన ఎరువులు విత్తనాలు అందించాలని మోత్కూర్ ఎంపీడీవో బాలాజీ కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం మోత్కూర్ మండల కేంద్రంలో ఉన్న ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ మరియు విత్తనాల దుకాణాలను పర్యవేక్షి ంచారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ లను స్టాకు రిజిస్టర్ లను తనిఖీ చేశారు గోదాములలో నిలువ ఉన్న స్టాకు వివరాలను అడిగి తెలుసుకుని రైతులకు అందుబాటులో ఉండే విధంగా దుకాణం బయట స్టాక్ నిలువ బోర్డులను పెట్టాలని రైతులకు సహకరించాలని ఆయన సూచించారు ప్రభుత్వం దగ్గర రైతులకు సరిపడేంత యూరియా ఎరువులు విలువ ఉన్నాయని ఎవరు అధైర్య పడవద్దని స్టాకులు అధికంగా తీసుకొని నిల్వ ఉంచుకోకూడదు అని ఆయన కోరారు.






## నియోజకవర్గ సాధన కోసం కరపత్రాల పంపిణీ

*రామన్నపేట, జూలై 24 ప్రభాతవార్త*



మన పేటను నియోజకవర్గంగా సాధించుకుందామంటూ నియోజకవర్గ సాధన కమిటీ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో ప్రజల వద్దకు వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సాధన కమిటీ గౌరవాధ్యక్షులు రెభాస్ రాములు, ప్రధాన కార్యదర్శి బండ మధుకర్ రెడ్డి లు మాట్లాడుతూ రామన్నపేటను నియోజకవర్గంగా ఏర్పాటు చేయడానికి అన్ని రకాల అర్హతలు ఉన్నాయని పాత నియోజకవర్గమైనందున పునర్విభజనలో భాగంగా రామన్నపేటకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. పార్టీలకు అతీతంగా సంఘటితంగా పోరాటం చేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఒప్పించి తిరిగి రామన్నపేటను నియోజకవర్గం ఏర్పాటు చేయడానికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. సాధన కమిటీ అధ్యక్షుడు బొడ్డుపల్లి లింగయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర రమేష్ ,వర్గాల గోపాల్ ,పరిటాల రవి, ప్రచార కార్యదర్శి జెట్టి శివప్రసాద్, ఉపాధ్యక్షుడు బందెల అశోక్, ఎండి ఫజల్ ,గంగాపురం యాదయ్య, గడ్డం యాదగిరి ,ఎర్ర బిక్షపతి, బాలగోని నరసింహ, నరసింహచారి తదితరులు పాల్గొన్నారు

## గెలిపే ధ్యేయంగా కార్యకర్తలు పనిచేయాలి

*మోత్కూర్ జులై 24 ప్రభాతవార్త*

రానున్న స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ కార్యకర్తలు గెలిపే ధ్యేయంగా పనిచేయాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గూదే మధుసూదన్ అన్నారు. గురువారం బిజెపి మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వర్క్ షాప్ సమావేశంలో ఆయన మాట్లాడారు ప్రతి ఒక్కరు గ్రామాల్లో అభివృద్ధి ధ్యేయంగా మరియు సంక్షేమ పథకాలను అందిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న విధానాలను ప్రజలకు వివరించాలని కోరారు. స్థానిక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగిరే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోచం సోమయ్య, షేక్ సయ్యద్,బిజెపి జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వేముల దశరథ, ఉపాధ్యక్షుడు బాలనర్సయ్య, గుంటి సతీషు,మండల కార్యదర్శి బండ నరసింహ, కోశాధికారి కడమంచి సైదులు, నాయన ఉపేందర్, నల్లపూవుల వెంకన్న, పాల్గొన్నారు

## మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమె కాంగ్రెస్ లక్ష్యం

*భువనగిరి రూరల్ జూలై 24 ప్రభాతవార్త*

:ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అమలు చేసిన మహాలక్ష్మి పథకం ద్వారా నష్టాల్లో ఉన్న ఆర్టీసీ సంస్థకు 6 వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం సంస్థకు చెల్లించిందని భువనగిరి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. ఈ సందర్బంగా మహాలక్ష్మి పథకాన్ని విజయవంతం చేస్తున్న ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బందికి జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల తెలంగాణ ఆడపడుచులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధి కల్పన కోసం పెట్రోల్ బంకులు మంజూరు చేయడం, ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేసి మహిళలను యజమానులుగా చేయడం, 5 వందల సబ్సిడీతో గ్యాస్ ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను మహిళల పేరు మీద తీసుకొచ్చి కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, యువజన కాంగ్రెస్ నాయకులు ఎనగండ్ల సుధాకర్, నాయకులు సోమ రవీందర్ రెడ్డి, కాల్వ నాగరాజ్, గుమ్మడల్లి రమేష్, సిరికొండ శివకుమార్, పిట్టల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

*అడ్డగూడూరు, జూలై 24 ప్రభాతవార్త:*

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను గురువారం అడ్డగూడూరు పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి నేతృత్వంలో ఆపార్టీ నేతలు, కార్యకర్తలు కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి ఒకరికొకరు పంచుకున్నారు. కేటీఆర్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, మాజీ పీఏసీఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, నాయకులు పూలపెల్లి జనార్థన్ రెడ్డి, మాథాను ఆంథోని, కడారి సైదులు, పాశం విష్ణువర్థన్ రావు, నాగులపెల్లి దేవగిరి, గజ్జెల్లి రవి, వడకాల రణధీర్ రెడ్డి, పరమేష్ గూడెపు, బాలెంల బాబుమహాజన్, మందుల కిరణ్, తోట భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో మురుగు నీటి సమస్య పరిష్కారం

*మిర్యాలగూడ. జులై 24 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణంలోని కృష్ణా కాలనీలోని మారం టవర్స్, జె ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ మధ్య ఏండ్ల తరబడిగా నిల్వ చేరుతున్న మురుగు నీటి సమస్యకు ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్ చొరవ తో శాశ్వత పరిష్కారం లభించినట్లు వార్డు కాంగ్రెస్ ఇంచార్జి గోదాల జానకి రాం రెడ్డి గురువారం పేర్కొన్నారు. గత పది సంవత్సరాల నుండి డ్రైనేజీ వాటర్ మురుగునీటి చెరువుగా మారి దోమలు దుర్వాసనతో పాటు భూగర్భ జలాలు కలుషితం అయ్యాయిన్నారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే రెండు రోజుల్లో సమస్యను పరిష్కరించడం పట్ల 25, 26వార్డుల ఇంచార్జి లు పొదిల వెంకన్ యాదవ్ గోదాల జానకి రామ్ రెడ్డిలు కాలనీవాసుల తరఫున ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.

## కారు ఢీకొని వ్యక్తి మృతి

*మిర్యాలగూడ. జులై 24 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం తుంగపాడులో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు ఢీకొని పగడాల శ్రీనివాస్ రెడ్డి(55) అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడి శ్రీనివాస్ రెడ్డి తన ద్విచక్ర వాహనంపై రోడ్డు దాటుతుండగా హాలియా నుండి మిర్యాలగూడ వైపు వెళ్తున్న కారు బలంగా ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య. కుమారుడు, కుమార్తె ఉన్నారు. బంధువుల ఆందోళన : అతి వేగంగా, నిరక్ష ్యంగా డ్రైవింగ్ చేస్తూ శ్రీనివాస్ రెడ్డి మృతికి కారణమైన వ్యక్తులపై చర్యలు తీసుకుని, పేద కుటుంబానికి న్యాయం చేయాలంటూ బంధువులు, గ్రామస్తులు కోదాడ జడ్చర్ల రహదారిపై ఆందోళనకు దిగారు. దీంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ అయింది. సమాచారం అందుకున్న రూరల్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఆందోళనకారులతో మాట్లాడారు. ఆందోళన విరమింప చేసి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు. మృతిని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లక్ష్మయ్య తెలిపారు.

# ప్రభుత్వం జీవో 282ను వెంటనే రద్దు చేయాలి

*సూర్యాపేట టౌన్, జూలై 24, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 8గంటల పని స్థానంలో 10గంటలు పని చేయాలని తీసుకొచ్చిన జీఓ 282ను వెంటనే రద్దు చేసి 8గంటల పని దినాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ షాప్ వర్కర్స్ అండ్ బట్టలషాపు గుమస్తాల సంఘం ఆధ్వర్యంలో గురువారం ఆర్డీఓ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించి ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు వెంపటి గురూజీ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాల్లో సైంటిఫిక్గా, ఆరోగ్య రీత్య 8గంటల పని విధానం ఐఎల్ఓ తీర్మాణం మేరకు అమల్లో ఉందన్నారు. ఇప్పటికే కార్మికులు శ్రమ దోపిడికి గురవుతూ కనీస వేతనాలకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. షాప్ అండ్ ఎస్టాబ్లిష్ యాక్ట్ సంబంధించి 73 సంస్థల్లో పని చేసే కార్మికులకు జీఓ 282తో నష్టం జరుగుతుందన్నారు. పని గంటలు పెంచిన ప్రభుత్వం కనీస వేతనం రూ 24వేలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రభుత్వం ను ప్రశ్నించారు. పిల్లల చదువులకు స్టైఫండ్తో పాటు పీఎఫ్. ఇఎస్ఐ ఉన్న సంస్థల్లో గ్రూపు ఇన్సూరెన్స్ ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం బీఆర్టియు ఆధ్వర్యంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో క్లాత్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కందుల. వెంకన్న, ప్రధాన కార్యదర్శి కొండూరు వెంకన్న ధర్నా నుద్దేశించి మాట్లాడారు. ఈ ధర్నా కార్యక్రమంలోనాయకులు జమాల్, మహమూద్, శివ, మహేష్, చక్రీ, మహిళా నాయకురాళ్లు వి.మంజుల, ఎం.డి. రేష్మాబేగం, సిహెచ్ శివ, జె.రేణుక, టి.చంద్రకళ, జి.పద్మ, సిహెచ్. శోభ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

*చౌటుప్పల్, జూలై 24 ప్రభాతవార్త*



రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను గురువారం చౌటుప్పల్ లో ఘనంగా నిర్వహించారు. పట్టణం లోని మున్సిపాలిటీ బిఆర్ఎస్ కార్యాలయంలో కేక్ కట్ చేసి పెట్టాలని పంపిణీ చేశారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రానున్న రోజుల్లో కేటీఆర్ ముఖ్యమంత్రి కావాలని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని పార్టీ శ్రేణులు ఆకాంక్షి ంచారు. మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, పార్టీ మున్సిపల్ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు కొత్త పర్వతాలు యాదవ్, మాజీ జిల్లా కమిటీ సభ్యుడు ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, కానుగు బాలరాజు, ఆల్మస్ పేట కిష్టయ్య, బాతరాజు యాదయ్య, ఎమ్మెస్ గౌడ్, తొర్పునూరి నరసింహ, కొయ్యడ శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లింగారెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

*చౌటుప్పల్, జూలై 24 ప్రభాతవార్త:*



చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని తాళ్ళసింగారం గ్రామంలో స్థానిక మాజీ ఎంపీపీ తాడూరి వెంకటరెడ్డి మామ గుత్తా లింగారెడ్డి అనారోగ్యంతో మరణించగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గురువారం తాళ్లసింగారం గ్రామానికి వెళ్లి గుత్తా లింగారెడ్డి పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం జరిగిన లింగారెడ్డి అంత్యక్రియలలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. నివాళులు అర్పించిన వారిలో మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెల్గ రాజశేఖర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ సిద్దిపేట శేఖర్ రెడ్డి, నల్ల నరేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## బిజెపి బీసీ బిల్లుకు వ్యతిరేకం కాదు, మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకం

*చౌటుప్పల్, జూలై 24 ప్రభాతవార్త*

జనతా పార్టీ బీసీ బిల్లుకు వ్యతిరేకం కాదని, మతపరమైన రిజర్వేషన్లకు మాత్రమే వ్యతిరేకమని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప తెలిపారు. చౌటుప్పల్ పట్టణానికి గురువారం వచ్చిన ఆయన ముందుగా పార్టీ నాయకులతో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి తో కలిసి సంగప్ప విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించినది బీసీ రిజర్వేషన్ బిల్లు కాదని, అది ముస్లిం రిజర్వేషన్ బిల్లు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో కామారెడ్డి లో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు ఏర్పాటు చేస్తామని చెప్పి ఇప్పుడు మాట తప్పారని, ముస్లిం మైనార్టీలను 10శాతం కలిపి బీసీ రిజర్వేషన్ బిల్లు రూపొందించి తెలంగాణ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని తెలిపారు. మతపరమైన రిజర్వేషన్లు జోడిస్తే రాజ్యాంగం ప్రకారం నిలబడదని, సెక్షన్ 285 ప్రకారం సవరణ చేసి పంపిస్తే బీసీ బిల్లు పాస్ అవుతుందని తెలిపారు. దమ్ముంటే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బిసి ముఖ్యమంత్రిని నిలబెడతామని హామీ ఇయ్యాలని, బీసీల ముసుగులో కాంగ్రెస్ పార్టీ ఎంఐఎం పార్టీతో దోస్తానీ చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికలలో, జిహెచ్ఎంసి ఎన్నికల్లో లబ్ధి కోసం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల డ్రామాలు ఆడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్, రూరల్ అధ్యక్షులు కైరంకొండ అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు, మాజీ సర్పంచ్ రమణగోని దీపిక, సీనియర్ నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి, మన్నె ప్రతాపరెడ్డి, బత్తుల జంగయ్య గౌడ్, రిక్కల సుధాకర్ రెడ్డి, ఉడుగు వెంకటేశం, చినుకుని మల్లేశం, శాగ చంద్రశేఖర్ రెడ్డి, కడారి ఐలయ్య, ఉప్కాగుల నాగరాజు, పబ్బు వంశీ, పిల్ల బుచ్చయ్య, ఊదరి రంగయ్య, బుడ్డ సురేష్, పబ్బతి శేఖర్, పర్నె శ్రీనివాస్ రెడ్డి, అంజిరెడ్డి, ఎర్రగోని మల్లేశం, ఇటికాల దామోదర్ రెడ్డి, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



# భూ భారతి ఆర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

..నూతనకల్.. జులై 24 ప్రభాతవార్త.

.హరిత వనంలోని మొక్కలు నాటడంతోపాటు వాటిని వృక్షాలు అయ్యేలా కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉ న్నదని, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అన్నారు.గురువారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలోని 365 జాతీయ రహదారిపై మొక్కలు నాటి మాట్లాడారు. అంతకుముందు మండల పరిధిలోని గుండ్ల సింగారం గ్రామంలో గ్రామపంచాయతీలోని రీఛార్జి బోర్ వెల్ ని, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంను, మండల ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షం ద్వారా వచ్చిన నీటిని బోర్వెల్ వద్ద చుట్టూ గోడ నిర్మించి గుంటలో 20 ఎం ఎం, 40 ఎం ఎం, 60 ఎం ఎం కంకర నింపి,ఇసుక పరిచి బోర్ కేసింగ్ పైప్ కి రంధ్రాలు పెట్టి చుట్టూ మెష్ జతపర్చటంతో వర్షపు నీరు శుద్ధి చేయబడి బోర్ లోకి వెళ్తుందని దీనితో బోర్ లో నీరు ఎక్కువ మొత్తంలో లభ్యం అవుతుందని కలెక్టర్ వివరించారు.అనంతరంకస్తూర్బ గాంధీ బాలికల విద్యాలయంలో కలెక్టర్ 10 వ తరగతిలో జరుగుతున్న మ్యాథ్స్ క్లాస్ కి వెళ్ళి విద్యార్థులను మోడ్, మీన్, మీడియన్ లపై ప్రశ్నలు అడగగా విద్యార్థులు సమాధానాలు చెప్పగా సంతృప్తి వ్యక్తం చేశారు.మ్యాథ్స్ ఎక్కువ ప్రాక్టీస్ చేయాలని విద్యార్థులకి సూచించారు.పాత బుక్స్, సామాగ్రి జాగ్రత్తగా భద్ర పర్చాలని ఉపాధ్యాయులకి సూచించారు.విద్యార్థులకి ఏర్పాటు చేసిన మధ్యాహ్నం భోజనము, వంట గది లోని సామాగ్రి పరిశీలించారు. పాఠశాలలో ఉన్న చెత్త, కూరగాయల ద్వారా కంపోస్ట్ ఎరువు తయారు చేసి మొక్కలకి వేయాలని తెలిపారు.అలాగే పాఠశాల శుభ్రం చేసి ట్రాక్టర్ ద్వారా చెత్త తరలించాలని కలెక్టర్ పంచాయతీ కార్యదర్శి చలమయ్యను ఆదేశించారు.కంప్యూటర్ ఆపరేటర్ కావాలని ఎస్ ఓ కలెక్టర్ దృష్టికి తీసుక రాగా ఏర్పాటు చేస్తామని తెలిపారు.కేజీబివి ఆవరణలో పూల మొక్కలు వేయాలని అన్నారు. ఆర్ ఓ ప్లాంట్ ని వారానికి ఒక్కసారి క్లోరినేషన్ చేసి శుభ్రం చేయాలని అన్నారు.పాఠశాలలో నిర్మిస్తున్న రూఫ్ వాటర్ హార్వెస్టింగ్‌నిర్మాణాన్నిపరిశీలించారు.తదుపరి ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం లను కలెక్టర్ సందర్శించారు.పిల్లలను పేర్లు అలాగే బొమ్మలు చూపెట్టి వాటి పేర్లు అడిగి తెలుసుకున్నారు.పిల్లలు బాగా ఆక్టివ్ గా ఉన్నారని కితాబుపలికారు.అలాగే బాలింతలు,గర్భిణీల వివరాలను ఎస్ ఏ ఎం, ఎం ఎ ఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని మహిళా రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ వారి ఫెర్టిలైజర్ దుకాణంను,తహసిల్దార్ కార్యాలయం, జడ్పిహెచ్ఎస్ పాఠశాలను కలెక్టర్



పరిశీలించారు.మహిళా సంఘాలు నిర్వహించే ఎరువుల దుకాణాల ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు.యూరియా,దుక్కి మందుల స్టాక్ వివరాలను అడిగి తెలుసుకొని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన రైతు బాణాల వెంకటరమణ ని మీకు ఎంత పొలం ఉంది, ఎన్ని దుక్కి కట్టలు,ఎన్ని యురియా కట్టలు తీసుకున్నారని అడిగి తెలుసుకున్నారు.స్టాక్ ను పరిశీలించి గోడల చుట్టూ ఒక అడుగు వదిలేసి కింద వరిపొట్టు పోసి మందు కట్టలు స్టాక్ చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.తహసిల్దార్ కార్యాలయంలో భూ భారతి ఆర్జీలపై సమావేశం నిర్వహించి ఎన్ని బృందాలు క్షేత్రస్థాయిలో ఆర్జీలను పరిశీలిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.రెండు బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన చేస్తున్నాయని రెవిన్యూ సదస్సులలో 2587 ఆర్జీలు వచ్చాయని,517 ఆర్జీలకి నోటీసులు జారీ చేశామని తహసిల్దార్ కలెక్టర్ కి వివరించారు.కార్యాలయానికి వచ్చిన లింగంపల్లి, పెదనెమిల గ్రామాల రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం పాఠశాలల్లో విద్యార్థులకు ఏర్పాటుచేసిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి,10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజనంలో మేను అమలు చేస్తున్నారా, బుక్స్ ఇచ్చారా, ఉపాధ్యాయులు అర్థమయ్యేలా బోధిస్తున్నారా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి వివి అప్పారావు, డిపిఒ నారాయణరెడ్డి, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, ఏవో మురళి బాబు, డిటి వంశీరాజు, సీనియర్ అసిస్టెంట్ రామచంద్రయ్య, కే జి బివి ఎస్ ఓ మాధవి,కార్యదర్శులు చలమయ్య, సత్యవతి, ఉపాధ్యాయులు మోతిలాల్, కృష్ణవేణి, రాములు, టీప సంపూర్ణ, అంగన్వాడి ఉపాధ్యాయులు సంధ్య, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

బీబీనగర్, జులై 24 ప్రభాతవార్త

:ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రికి వచ్చిన రోగి ఒకరు మందుల కొరతపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా దీనిపై వెంటనే స్పందించిన కలెక్టర్ జిల్లా వైద్యాధికారితో మాట్లాడారు. మందుల కొరత లేకుండా ఆరోగ్య సిబ్బంది చూడాలని ఈ సందర్భంగా అన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులు ఎలాంటి ఇబ్బందులకు కాకుండా వారికి మెరుగైన వైద్య సేవలతో పాటు కచ్చితంగా మందులను పంపించేయాలని సూచించారు. నూతనంగా నిర్మిస్తున్న ఆరోగ్య కేంద్రం భవనాన్ని పరిశీలించారు. భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజల అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలో ఎరువుల డీలర్ల దుకాణాలను తనిఖీ చేశారు. రైతులకు యూరియా కొరత లేకుండా దుకాణాల్లో యూరియా నిల్వ లను ఏర్పాటు చేయాలని ఆదేశి ంచారు. రైతులు ఎరువులు తీసు ునే సమయంలో బిల్లులు పొంద ాలని అన్నారు. ఎమ్మార్పీ ధరలకు మించి దుకాణం దారులు అమ్మకూడదని తెలిపారు. రైతులు వ్యవసాయ అధిక ారులు సిఫార్సు చేసిన మోతాదుల ప్రకారం మాత్రమే ఎరువులను ఉపయోగించాలని, అంతకుమించి ఎరువులను ఉపయోగి ంచకూడదని రైతులకు సూచించారు.





# ఆపదలో ఉన్న వారికి అండగా సీఎం సహాయనిధి

బీబీనగర్, జులై 24 ప్రభాతవార్త:



ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయనిధి అండగా ఉంటుందని కొండమడుగు గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు గౌడ్ అన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన బాలమణి, రజిని లకు గురువారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపద సమయంలో సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మెరుగైన వైద్యానికి అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని, కార్పొరేట్ వైద్యశాలలో చికిత్స పొందవచ్చు అని తెలిపారు. పేద ప్రజల సంక్షేమమే ప్రధాన ఆశయంగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ వాకిటి సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మంద పెంటయ్య, నాయకులు చంద్ర గాని కొండల్ గౌడ్, మొలగరం పాండు, బొబ్బిలి ఆంజనేయులు, పంజాల పెద్ద శ్రీనివాస్ గౌడ్, రామిడి ఎల్లారెడ్డి, మంద నర్సింహ్మ, వాకిటి చంద్రశేఖర్ రెడ్డి, మంద భూపాల్, అరిగె శ్రీధర్, మంద భాస్కర్ ఎరుకల శివ గౌడ్, గంజి శివ తదితరులు పాల్గొన్నారు.

# స్క్రీనింగ్ రాత పరీక్షకు పకడ్బందిగా ఏర్పాట్లు చేయాలి



భువనగిరి, జులై 24 ప్రభాతవార్త:

గ్రామ పాలనా అధికారుల రెండవ స్పెల్ స్క్రీనింగ్ రాత పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలిపారు.గురువారం మినీ మీటింగ్ హాల్ లో ఈ నెల 27 న జరగబోయే గ్రామ పాలనా అధికారి రెండవ స్పెల్ స్క్రీనింగ్ పరీక్ష పై అధికారుల తో, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ల తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భువనగిరి జిల్లా కేంద్రంలోని ( వెన్నెల కాలేజ్ ఆవరణలో గల) భువనగిరి కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్, అనంతారం లో ఈ నెల 27వ తేదీన ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు పరీక్ష జరగనున్నట్లు తెలిపారు.జీపీఓటి 2025 నియామకంలో భాగంగా పూర్వ వీఆర్వో, వీఆర్ఏలకు అవ్వన్న కింద అవకాశం కల్పించి, వారి నుంచి దరఖాస్తులను కోరడం జరిగిందని, ఈ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ప్రభుత్వం చే జారీ చేయబడిన ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డు, హాల్ టికెట్ ప్రింట్ తీసుకొని రావాలన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 9 గంటల వరకు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు.పరీక్షా కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, తాగునీరు, మూత్రశాలలు, తదితర మౌలిక వసతులను కల్పించాలని, వైద్య సిబ్బంది సరిపడా మందుల తో కేంద్రం వద్ద అందుబాటులో ఉండాలని, ఎక్కడా కూడా మాస్ కాపీయింగ్ కు ఆస్కారం ఇవ్వకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పరీక్ష సమయాలలో అదనపు బస్సులు ఏర్పాటు చేసి సమయానికి వచ్చేలా చూడాలన్నారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పక్కాగా, ప్రశాంత వాతావరణంలో పరీక్షను జరిపించాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి ఎవరికీ కూడా మొబైల్ ఫోన్ లకు అనుమతి లేదన్నారు. అలాగే ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేశాకే పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలన్నారు. అదే విధంగా పరీక్ష ప్రశ్న పత్రాలను అత్యంత జాగ్రత్తగా పటిష్ట భద్రత నడుమ పరీక్ష కేంద్రానికి చేరవేయాలని, జవాబు పత్రాలను కూడా నిర్దేశిత ప్రాంతాలకు పంపించాలని సూచించారు. పరీక్ష సమయంలో పరీక్ష కేంద్రం చుట్టుపక్కల ఉన్న జిరాక్స్ షాపులు పోలీస్ బందోబస్తుతో మూసి వేయించాలన్నారు.

## సిపిఐ జిల్లా మహాసభను జయప్రదం చెయ్యండి

ఆత్మకూరు(ఎం), జూలై 24 ప్రభాతవార్త:



ఈనెల 29న జరిగే సిపిఐ పార్టీ జిల్లా నాలుగో మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన సిపిఐ మండల కమిటీ సమావేశంలో సిపిఐ పార్టీ జిల్లా నాలుగవ మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 29న జరుగు వలిగొండ మండలంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించే సిపిఐ పార్టీ జిల్లా 4వ మహాసభను విజయవంతం చేయాలన్నారు. ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు శాశ్వత కరువు నివారణ కోసం చేపట్టిన బస్వాపురం, గంధమల్ల చెరువులను గోదావరి జలాలతో నింపాలని, బిక్కేరు వాగు పై చేపట్టిన భీమలింగం కత్వ, బునాదిగాని కాలువ, మూసీ నది పై చేపట్టిన పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి పీడర్ చానల్స్, మైనర్ ఇరిగేషన్ పథకాలు మూసీ నదిని ప్రక్షాళన గత ప్రభుత్వం నిధులు కేటాయించకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వము త్వరగా పూర్తిచేసి సాగునీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం, బత్తిని నరేష్, ఎండి నయుం, సుల్తాన్ పురుషోత్తం, జల్లి రాములు, జక్క దయాకర్ రెడ్డి, కసరబోయిన సత్తయ్య, యాస బుచ్చిరెడ్డి, గుర్రం రాజమణి, బొబ్బల లాల్ రెడ్డి, కల్వల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## చైన్ స్నాచింగ్, బెట్టింగ్ యాప్, గాంజా మత్తు పదార్థాలపై అవగాహన

రామన్నపేట,జూలై 24 ప్రభాతవా



మండలంలోని బోగారం గ్రామంలో గురువారం వివేకానంద సెంటర్లో రామన్నపేట సి ఐ శ్రీనివాస్ ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో చైన్స్ స్నాచింగ్ బెట్టింగ్ యాప్ గాంజా మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని గ్రామాలలో ప్రజలు పనుల నిమిత్తం బయటికి వెళ్లినప్పుడు బంగారం, డబ్బులు భద్రపరచుకోవాలని మొబైల్ ద్వారా ఫేక్ ఐడీలతో లింకులు వచ్చినట్లయితే ఎవరు కూడా ఓపెన్ చేయకూడదని, మొబైల్లో వచ్చే ఓటీపీలు ఎవరికి చెప్పొద్దని సూచించారు. పనుల నిమిత్తం బయటకు వెళ్లే సమయంలో మెడలో ఉండే చైన్స్ గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినట్టు అయితే వెంటనే 100కు డయల్ చేయాలని, యువత మత్తు పదార్థాలకు అలవాటు పడవద్దని గాంజా వంటి మత్తు పదార్థాలు ఎవరైనా తీసుకుంటే వెంటనే పోలీస్ సమాచారం ఇవ్వాలని, అసాంఘిక కార్యకలాపాలకు గ్రామాలలో ఎవరు పాల్పడ్డా మాకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ప్రజలకు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు యువత పాల్గొన్నారు,


## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

గుండాల, జూలై 24: ప్రభాతవార్త:



భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా గుండాల మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరై కేక్ కట్ చేసి, కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక నాయకుల సమక్షంలో ఉత్సాహభరితంగా ఈ వేడుకలు సాగాయి. ఈ వేడుకల్లో మండల పార్టీ అధ్యక్షుడు ఎండి ఖలీల్, మాజీ జెడ్పిటిసి సభ్యుడు మండడి రామకృష్ణారెడ్డి, నాయకులు రంజిత్ రెడ్డి, రామ్మల్లు, గిరి, కత్తుల శ్రీనివాస్ గౌడ్ ,చెన్నారెడ్డి ఎలిమినేటి నాగరాజు, పురుగుల లింగస్వామి చిప్పలపల్లి సోమ నరసయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా నాయకులు కేటీఆర్ నాయకత్వాన్ని ప్రశంసిస్తూ, ఆయన ప్రజాసేవా నిబద్ధతను కొనియాడారు.

## ఎరువుల షాపులపై ఎంపీడీవో తనిఖీలు



గుండాల, జూలై 24: ప్రభాతవార్తగుండాల మండలంలో ఎరువుల సరఫరా, ధరలపై నియంత్రణకు చర్యలు తీసుకుంటున్న అధికారులు… జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో దేవేందర్ రావు మండలంలోని పలు గ్రామాల్లోని ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. ఈ తనిఖీల సమయంలో ఆయన ఎరువుల నిల్వలు, అమ్మకాల రికార్డులను జాగ్రత్తగా పరిశీలించారు. తనిఖీల సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, "ఈ ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన యూరియా, డీఏపీ వంటి ఎరువులు ప్రతి రైతుకు సులభంగా, ప్రభుత్వ నిర్దేశిత ధరలకే అందుబాటులో ఉండాలని నిర్దేశించారు. ఒక్కొక్క బస్తా అమ్మకం తర్వాత రైతుకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలి. ధరలు మించిపోయినా, ఎరువులకు ఇతర మందులను లింక్ చేసి అమ్మినా చట్టపరమైన చర్యలు తప్పవు," అని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఏఈఓ క్రాంతి, స్థానిక రైతులు, వ్యవసాయ శాఖ అధికారుల బృందం పాల్గొన్నారు.

## రాజకీయాలకతీతంగా ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తాం

భువనగిరి ,జులై 24 ప్రభాతవార్తరెల

,మేకల పెంపకందారుల సంఘం జి ఎం పి ఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా నూతన అధ్యక్షునిగా గుండాల మండలం నూనెగూడెం గ్రామానికి చెందిన మద్దెపురం రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈనెల 22,23 తేదీల్లో రాయిగిరి లింగబసవ గార్డెన్లో జరిగిన జిల్లా 3వ మహాసభలకు హాజరైన ప్రతినిధులు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మద్దెపురం రాజు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ 2005 నుంచి 2009 వరకు రామన్నపేట డివిజన్ ప్రధాన కార్యదర్శిగా, ఉమ్మడి నల్గొండ జిల్లా కమిటీ సభ్యునిగా, 2016 నుండి 2018 వరకు జనగామ జిల్లా ఉపాధ్యక్షులుగా, 2020 డిసెంబర్ నుంచి 2025జూలై వరకు యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా, తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా అనేక సమస్యల పరిష్కారం కొరకు కృషి చేసానని తెలిపారు. గుండాల, మోత్కూర్, రామన్నపేట, వలిగొండ, పోచంపల్లి, తుర్కపల్లి మండలాలతో పాటు వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ బంచరాయి పోరంబోకు భూములలో గొర్రెల దొడ్లు వేసుకున్న వృత్తిదారులకు పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలని, మేతకోసం భూములు కేటాయించాలని, జీవాలకు మేత, నీళ్ళు, వైద్యం, గొర్రెలకు భీమా, గొర్రెల కాపరులకు సబ్సిడీ రుణాలు, ఎక్స్ గ్రేషియా, కుక్కల దాడిలో చనిపోయిన గొర్రెలకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని అనేక పోరాటాలు నిర్వహించానన్నారు. తన ఎన్నికకు సహరించిన జిల్లా, రాష్ట్ర కమిటీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వృత్తిదారుల హక్కులు, సంక్షేమం కొరకు ఫలితాలు వచ్చేదాకా ప్రజా పోరాట ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

బీబీనగర్, జూలై 24 ప్రభాతవార్త:



మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు పిట్టల అశోక్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్ల గారి శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గోలి సంతోష్ రెడ్డి, గుంటిపల్లి లక్ష్మీనారాయణ, అమృతం శివకుమార్, దేవరుప్పల పృథ్వీరాజ్, దేవరకొండ శ్రీనివాస్, మైనార్టీ నాయకులు మొహమ్మద్ కుతుబుద్దీన్, సోమ శ్రీనివాసరెడ్డి, పంజాల మహేష్ గౌడ్, కృష్ణగుల మురళి, సంతోష్, శివకుమార్, బొయిని కృష్ణ, వేముల శ్రీకాంత్, నద్దాం హుస్సేన్, రామ్ కుమార్ శర్మ, బింగి చంద్రశేఖర్, ఎల్ల స్వామి, నరసింహ్మా, బాలరాజు, జలీల్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## భువనగిరిలో దొంగల బీభత్సం

భువనగిరి రూరల్ జూలై 18 ప్రభాతవార్త

: పట్టణ కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో బుధవారం రాత్రి మూడు ఇండ్లలో దొంగలు బీభత్సం సృష్టించారు. వివరాల్లోకి వెళితే బుధవారం రాత్రి రెండు గంటల సమయంలో రాంబట్ల శేషమ్మ ఇంట్లోకి ప్రవేశించిన ఇద్దరు గుర్తుతెలియని దుండగులు తాళం పగలగొట్టి ఇంట్లో చొరబడి బీరువా పగలగొట్టింది10 వేలతో పాటు 3తులాల బంగారం దోచుకొని, పక్కనే ఉన్న ఆకుల రంగారావు ఇంట్లోకి ప్రవేశించి ఏమీ దొరకకపోవడంతో, పక్కనే ఉన్న మరో ఇంట్లోకి చొరబడి తాళాలు పగలగొట్టి చూడగా సామాగ్రి భద్రపరిచే రూము కావడంతో వెనదిరిగారు. తాళాలు వేసి ఉన్న ఇండ్లే టార్గెట్ గా వరస దొంగతనాలకు పాల్పడుతుండడంతో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సీసీ కెమెరాలు లోని దృశ్యాలను పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. వరుస దొంగతనాలు జరుగుతుండడంతో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ గురువారం కాలనీ వాసులతో సమావేశం నిర్వహించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏదేని కారణాలచే ఊరెళితే పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని, ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే 100కు డయల్ చేయాలని పలు సూచనలు చేశారు.

## పిఎసిఎస్ గోదాములలో తనిఖీలు నిబంధనలకు వ్యతిరేకంగా నిలువ చేస్తే కఠిన చర్యలు తప్పవు

భువనగిరి రూరల్ జూలై 24 ప్రభాతవార్త :

జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశాలతో గురువారం భువనగిరి మండలంలోని చందుపట్ల, గౌస్ నగర్ గ్రామాలలోని పిఏసిఎస్ గోదాంలలో భువనగిరి ఏఈఓ ఎస్ ప్రసాద్ తనిఖీలు నిర్వహించారు. యూరియా బస్తాలను లెక్కించి, స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి రైతులకు కృత్రిమ కొరత సృష్టిస్తే లైసెన్సు తొలగించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సీఈఓ నల్లమస్ రాములు, సిబ్బంది నవీన్ రెడ్డి, నరసింహ పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు

భువనగిరి రూరల్ జూలై 24 ప్రభాతవార్త:

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా భువనగిరి పట్టణంలోని ప్రిన్స్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గానికి మంత్రిగా కేటీఆర్ ఆధ్వర్యంలో హెచ్ఎండిఏ నిధులతో పాటు మున్సిపాలిటీలకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సిసి రోడ్లకు నిధులు మంజూరు చేశారని, తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ఐటీ రంగంలో ముందు వరుసలో ఉంచారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించే విధంగా కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు.